4th ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | గురువారం 06 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 33/ పేజీలు : 8 / వెల : రూ.5/-



ఏపీ అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక రూలింగ్



## ప్రతిపక్ష హెూదాపై జగన్ పరస్పర..
# విరుద్ధ వ్యాఖ్యలు


- గత అసెంబ్లీలో తెదేపా సభ్యులు 10 మందిని లాక్కోకుండా చంద్రబాబుకు ప్రతిపక్ష హెూదా నేనే ఇచ్చా..
- మా వాళ్లు అయితే 10 మంది తెదేపా ఎమ్మెల్యేలను లాగేద్దాం..
- అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తామన్న డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యలపైనా జగన్ స్పందించారు
- "అధికార పార్టీ మీదే.. ప్రతిపక్ష పార్టీ మీదే.. ఇదేమైనా డబుల్ యాక్షనా?పవన్..
- కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ..ఆయన జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు

సభలో ఇంతమంది సభ్యుల బలం ఉంటేనే ప్రతిపక్ష హెూదా ఇవ్వాలనే రూలింగ్ ఎక్కడా లేదు

**అమరావతి:** శాసనసభలో ప్రతిపక్ష హెూదాపై వైకాపా అధ్యక్షుడు జగన్ పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేశారు. సభలో ఇంతమంది సభ్యుల బలం ఉంటేనే ప్రతిపక్ష హెూదా ఇవ్వాలనే రూలింగ్ ఎక్కడా లేదన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు. "గత అసెంబ్లీలో తెదేపా సభ్యులు

..2లో..

2



## చంద్రబాబు ఢిల్లీ పర్యటన..
అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో భేటీ

## మే నెలలో 'తల్లికి వందనం'
# అమలు!

'తల్లికి వందనం' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతోంది

"తల్లికి వందనం' పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే ఇస్తాం

- బడ్జెట్‌లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించాం
- గత ప్రభుత్వంలో దీనికి ఏడాదికి రూ.5,540 కోట్లు కేటాయించారు
- గతంతో పోలిస్తే ఇది 50శాతం అధికం
- ఎన్నికలకు ముందు సూపర్-6 అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'తల్లికి వందనం' పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు
- మే నెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలుంటే అందరికి వర్తింపు
- మంత్రి నారా లోకేశ్




**అమరావతి:** 'తల్లికి వందనం' పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతోందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడారు. "తల్లికి వందనం' పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే ఇస్తాం. బడ్జెట్‌లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించాం. గత ప్రభుత్వంలో దీనికి ఏడాదికి రూ.5,540 కోట్లు కేటాయించారు, గతంతో పోలిస్తే ఇది 50శాతం అధికం. ఎన్నికలకు ముందు సూపర్-6 అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'తల్లికి వందనం' పథకాన్ని చంద్రబాబు ప్రకటించారు. మే నెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలుంటే అంతమందికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తాం" అని లోకేశ్ తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు
# పేరు ఖరారు

- ఎమ్మెల్యే కోటా అభ్యర్థిగా ఆయన పేరును
- జనసేన అధినేత పవన్ ఖరారు
- నామినేషన్ వేయాలని నాగబాబుకు ఆయన
- సమాచారం ఇచ్చారు
- ఎంపిక సమయంలో నాగబాబును
- మంత్రివర్గంలోకి తీసుకోబోతున్నట్లు తెదేపా
- అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటన
- పవన్ కల్యాణ్ కోరిక మేరకు తొలుత ఆయన్ను
- మంత్రివర్గంలోకి తీసుకోవాలని భావించారు..
- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానం
- ఆయన కోసం కేటాయింపు..

..2వ పేజీలో



**అమరావతి:** ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సోదరుడు, జనసేన నేత నాగబాబు పేరు ఖరారైంది. ఎమ్మెల్యే కోటా అభ్యర్థిగా ఆయన పేరును జనసేన అధినేత పవన్ ఖరారు చేశారు. నామినేషన్ వేయాలని నాగబాబుకు ఆయన సమాచారం ఇచ్చారు. కొద్దిరోజుల కిందట ఖాళీ అయిన



## నిరుద్యోగులకు
# శుభవార్త..

ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తుకు వయోపరిమితి పెంపు!

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహా ఇతర నియామక సంస్థల ద్వారా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ యూనిఫామ్ పోస్టులకు గరిష్ట వయోపరిమితిని రెండు సంవత్సరాలకు పెంచుతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఇది ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు అమలు అవుతుందని స్పష్టం చేసింది. ఏపీపీఎస్సీ, ఇతర నియామక సంస్థల ద్వారా రాబోయే నియామకాల్లోని అన్ని సర్వీసులలోని..

**అమరాతి :** రాష్ట్ర నిరుద్యోగులకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆయా కేటగిరీలో నిరుద్యోగుల వయోపరిమితిని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందులో ప్రస్తుతం ఉన్న వయోపరిమితి కంటే యూనిఫామ్ ఉద్యోగాలకు రెండేళ్లు పెంచింది. అలాగే నాన్ యూనిఫామ్ ఉద్యోగాలకు వయోపరిమితి 34 నుంచి 42 ఏళ్లకు పెంచింది. ఈ మేరకు వయోపరిమితి రెండేళ్లు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది (2025) సెప్టెంబరు 30వ తేదీలోపు జరిగే నియామకాలకు తాజా

..2వ పేజీలో

## గాడి తప్పిన రాష్ట్రాన్ని సరైన మార్గంలో...
# పెడుతున్నాం..!!

అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్‌లాగే ఉంటుంది

- అధికారంలో ఉన్నా, కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారు
- పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయి
- వైకాపాకు ప్రజలు ప్రతిపక్ష హెూదా ఇవ్వకూడదని నిర్ణయించారు
- ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదా గురించి సీఎంను కించపరిచేలా మాట్లాడుతారా?
- ప్రతిపక్ష హెూదా రావాలంటే 10శాతం సభ్యులుండాలి
- 11 సీట్లు ఎందుకు వచ్చాయో ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది
- తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించట్లేదు
- పవన్ కల్యాణ్‌కు వచ్చిన మెజారిటీ ఎంత? జగన్‌కు వచ్చింది ఎంత?
- సీఎం, డిప్యూటీ సీఎంపై జగన్‌వి దిగజారుడు మాటలు
- గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని ఎన్నికల ముందు చెప్పారు
- ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకున్నాం..గత ప్రభుత్వం విధ్వంసం వల్ల ఆదాయం నిల్
- ఎమ్మెల్యేగా గెలవకుండా సభకు వస్తా అన్నట్టుగా జగన్ వితండ వాదం ఉంది
- జగన్ 40లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారు..ఎక్కడ ఇచ్చారో సమాధానం చెప్పాలి
- 40లక్షల ఉద్యోగాల కల్పన జరిగి ఉంటే ఇక నిరుద్యోగ సమస్య ఎక్కడుంది
- జగన్ చేసిన విధ్వంసం వల్ల పడిపోయిన రాష్ట్ర ఆదాయాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం
- సజ్జల స్క్రిప్ట్ పంపిస్తుంటే మండలిలో అది చదవటం తప్ప బొత్స చేతుల్లో ఏముంది
- మూడు రాజధానులపై జగన్ స్టాండ్ ఏంటో బొత్స ఏం చెప్పగలరు : మంత్రి లోకేశ్

2లో



**అమరావతి :** అహంకారానికి ప్యాంటు, షర్టు వేస్తే జగన్ లాగే ఉంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నా, కోల్పోయినా జగన్ ప్రజలకు దూరంగానే ఉన్నారని మండిపడ్డారు. పరదాల ప్రభుత్వం పోయాక రాష్ట్రంలో పరదాల అమ్మకాలు తగ్గాయని వ్యాఖ్యానించారు. "వైకాపాకు ప్రజలు ప్రతిపక్ష హెూదా ఇవ్వకూడదని నిర్ణయించారు. ఆ విషయం జగన్‌కు ఎందుకు అర్థం కావట్లేదు? ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హెూదా గురించి సీఎంను కించపరిచేలా మాట్లాడుతారా? ప్రతిపక్ష హెూదా రావాలంటే 10శాతం సభ్యులుండాలి. 11 సీట్లు ఎందుకు వచ్చాయో ఆత్మ పరిశీలన చేసుకుంటే మంచిది. తల్లి, చెల్లి కూడా నమ్మట్లేదని జగన్ ఇంకా గ్రహించట్లేదు. పవన్ కల్యాణ్‌కు వచ్చిన మెజారిటీ ఎంత? జగన్‌కు వచ్చింది ఎంత? సీఎం, డిప్యూటీ సీఎంపై జగన్‌వి దిగజారుడు మాటలు. గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందని ఎన్నికల ముందు చెప్పారు. ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకున్నాం. గత ప్రభుత్వం విధ్వంసం వల్ల ఆదాయం పడిపోయింది. గాడి తప్పిన రాష్ట్రాన్ని సరైన మార్గంలో పెడుతున్నాం" అని లోకేశ్ వివరించారు. "జగన్‌కు చట్టాలు ఉల్లంఘించటం అలవాటు కాబట్టి.. మేము కూడా చట్టాన్ని ఉల్లంఘించి ప్రతిపక్ష హెూదా ఇవ్వాలని అంటున్నారు. ఎమ్మెల్యేగా గెలవకుండా సభకు వస్తా అన్నట్టుగా జగన్ వితండ వాదం ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి మెజారిటీకి భయపడి హడావుడిగా బెంగళూరు నుంచి వచ్చి ప్రెస్‌మీట్ పెట్టి .. మళ్లీ బెంగళూరురు తిరుగు ప్రయాణానికి సిద్ధమయ్యారు. జగన్ 40లక్షల ఉద్యోగాలు ఎవరికి కల్పించారు, ఎక్కడ ఇచ్చారో సమాధానం చెప్పాలి. 40లక్షల ఉద్యోగాల కల్పన జరిగి ఉంటే ఇక నిరుద్యోగ సమస్య ఎక్కడుంది. జగన్ చేసిన విధ్వంసం వల్ల పడిపోయిన రాష్ట్ర ఆదాయాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నాం. సజ్జల స్క్రిప్ట్ పంపిస్తుంటే మండలిలో అది చదవటం తప్ప బొత్స చేతుల్లో ఏముంది. మూడు రాజధానులపై జగన్ స్టాండ్ ఏంటో బొత్స ఏం చెప్పగలరు"అని ఆక్షేపించారు.

సూర్య

గురువారం 06 మార్చి, 2025

# నిరుద్యోగులకు శుభవార్త..

**(మొదటిపేజి తరువాయి)** వయోపరిమితి పెంపు వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఏపీపీఎస్సీతో పాటు పలు రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు నిర్వహించే డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులకు వయోపరిమితి పెంపు వర్తిస్తుంది. యూనిఫామ్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్, ఏపీ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్, 1996 రూల్ 12 ప్రకారం గరిష్ట వయోపరిమితి కంటే ఎక్కువ వయోపరిమితిని అనుమతించారు. వయోపరిమితి పెంపు విషయాన్ని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతో ఈ విషయాన్ని పరిశీలించి.. ఈ మేరకు సెప్టెంబర్ 30 వరకు



వయోపరిమితి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. యూనిఫామ్ పోస్టులకు గరిష్టంగా 2 సంవత్సరాలు వయోపరిమితి పెంచారు. అయితే స్టేట్, సబార్డినేట్ సర్వీస్ రూల్స్, సంబంధిత స్పెషల్ లేదా అడ్హాక్ రూల్స్‌లో శారీరక ప్రమాణాలు నిర్దేశించిన పోలీస్, ఎక్సైజ్, అగ్నిమాపక, జైళ్లు, అటవీ శాఖ, రవాణా శాఖలు వంటి యూనిఫామ్ సర్వీసు డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులకు మాత్రం ఈ సడలింపు వర్తించదని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు కాగా రాష్ట్రంలో గతేడాది జూన్‌లో కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించి అధికారం చేపట్టిన నాటి నుంచి పలు సంచలన నిర్ణయాలతో ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా ఈ నెలలో మెగా డీఎస్సీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయనుంది.

## ప్రతిపక్ష హెూదాపై జగన్ పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు

**(మొదటిపేజి తరువాయి)** 10 మందిని లాక్కోకుండా చంద్రబాబుకు ప్రతిపక్ష హెూదా నేనే ఇచ్చా. మా వాళ్లు అయితే 10 మంది తెదేపా ఎమ్మెల్యేలను లాగేద్దాం అన్నారు" అని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తామన్న డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్యలపైనా జగన్ స్పందించారు. "అధికార పార్టీ మీదే.. ప్రతిపక్ష పార్టీ మీదే.. ఇదేమైనా డబుల్ యాక్షనా?పవన్.. కార్పొరేటర్‌కు ఎక్కువ.. ఎమ్మెల్యేకు తక్కువ.. ఆయన జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు" అని జగన్ వ్యాఖ్యానించారు.


## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు

**(మొదటిపేజి తరువాయి)** మూడు రాజ్యసభ స్థానాల్లో రెండు తెదేపా, ఒకటి భాజపా తీసుకున్నాయి. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక సమయంలో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోబోతున్నట్లు తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. పవన్ కల్యాణ్ కోరిక మేరకు తొలుత ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానం ఆయన కోసం కేటాయించారు. తీరా శాసనమండలి ఎన్నికల షెడ్యూలు వెలువడిన తరువాత నాగబాబుకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, తాజాగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగానే నాగబాబు పేరును ఖరారు చేశారు.

## చంద్రబాబు దిల్లీ పర్యటన..

**అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తో భేటీ**

**దిల్లీ:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. ఈరోజు మధ్యాహ్నం కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను



కలిసి.. అరకు కాఫీతో పాటు ఓ జ్ఞాపికను అందజేశారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్.. అమిత్ షాతో సమావేశమై వివిధ అంశాలపై దాదాపు గంట పాటు చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌ను కలిశారు. చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా నిర్మలా సీతారామన్‌ను కలిసి.. రాష్ట్ర బడ్జెట్ ప్రతులను ఆమెకు అందజేశారు.

## కాళేశ్వరం కడితే.. మేం అభ్యంతరం తెలిపామా..?

**తెలంగాణ ఫిర్యాదుపై స్పందించిన సీఎం చంద్రబాబు**

**తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి ఫిర్యాదు చేయడంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. కృష్ణానది, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతుందంటూ తెలంగాణ ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనిపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాము అభ్యంతరం తెలిపలేదని.. వృధా నీటిని ఉపయోగించుకుంటున్నామని వివరించారు.**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య జల వివాదం తారాస్థాయికి చేరింది.. కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందంటూ తెలంగాణ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును చేపట్టడంపై తెలంగాణ



ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది.. ఏపీ సీఎం చంద్రబాబు తెరపైకి తీసుకువచ్చిన బనకచర్లకు సీఎం రేవంత్ రెడ్డి అభ్యంతరం చెప్పడం.. తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే.. బనకచర్ల ప్రాజెక్ట్‌పై తెలంగాణ సీఎం అభ్యంతరం తెలపడంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు.. సముద్రంలోకి వెళ్లే నీటిని తీసుకెళ్తే తప్పేంటి అంటూ ప్రశ్నించారు. వృధా నీటితో బనకచర్ల కడితే నష్టమేంటని.. కాళేశ్వరం కడితే తాము అభ్యంతరం తెలిపామా..? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.. నీరు వృధా కాకుండా మీరూ ప్రాజెక్ట్‌లు కట్టుకోండి అంటూ సూచించారు.. సముద్రంలోకి వెళ్లే వృధా నీటిని.. కరువు ప్రాంతాలకు తరలిస్తే బాధపడొద్దు.. అంటూ చంద్రబాబు సూచించారు. కాగా.. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం గోదావరి–బనకచర్ల లింక్ పథకానికి రూపకల్పన చేసిందని రేవంత్ రెడ్డి కేంద్రానికి ఫిర్యాదు చేశారు. జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు కంప్లయింట్? చేసిన కొన్ని గంటల్లోనే ఏపీ సీఎం చంద్రబాబు స్పందించడం చర్చనీయాంశంగా మారింది.. ఈ వివాదంపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

**భారీ మెజార్టీతో గెలవడం సరికొత్త చరిత్ర..** గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడం సరికొత్త చరిత్ర అన్నారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలోని మొత్తం ఐదు పట్టభద్రుల ఎమ్మెల్సీలు కూడా టీడీపీ వాళ్లే ఉండటం సరికొత్త రికార్డ్ అన్నారు. మంగళగిరి టీడీపీ ఆఫీస్‌లో జరిగిన ఎమ్మెల్సీల విజయోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ గెలుపుతో ప్రజలకు కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకం మరింత పెరిగిందని చంద్రబాబు తెలిపారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ సహా అనేక హామీలు ఇచ్చామని.. కానీ ఖజానా చూస్తే దిక్కుతోచని పరిస్థితి ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. అయితే ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే తల్లి వందనంతో పాటు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని తెలిపారు. దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి వేగంగా సాగుతోందన్నారు.

## సామాన్యుడి ప్రాణం ఖరీదు 3లక్షలా

**చిందనూరు నాగరాజు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి**

**రాయదుర్గం మార్చి 05 సూర్య న్యూస్** జిల్లా వైద్యాధికారిణి ఈబీ దేవి విచారణపై ఆగ్రహం వ్యక్తం చేసిన బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు. గత నెల 28వ తేదీన పట్టణంలోని గ్యాస్ గోడెన్ ఏరియాకి చెందిన పూజారి విజయకుమార్ మృతికి కారకుడు ఆర్ఎంపి వైద్యుడు చిన్న వీర అని కుటుంబ సభ్యులు రోధిస్తూ మీడియాకు వెల్లడించారు. అయితే ఆ కుటుంబానికి న్యాయం చేయాల్సిన ఆర్ఎంపి వైద్యుడు రాజకీయ నాయకులు ఆశ్రయించి సామాన్యుడి ప్రాణానికి 3 లక్షల విలువ కట్టి చేతులు దులుపు వేసుకున్నాడు. ఇది ఎంత వరకు సమంజసం అని బీఎస్పీ పార్టీ రాష్ట్ర



కార్యదర్శి ఘాటుగా ప్రశ్నించారు.విజయ్ కుమార్ మృతికి కారకుడు ఆర్ఎంపి వైద్యుడు అని అతడు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్ లు బహిర్గతం చేస్తున్నప్పటికీ వాటిని పెడచెవిన పెట్టి జిల్లా వైద్యాధికారిని కూడా విచారణ చేపట్టి చేతులు దులుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేసే వరకు మేము ఆ కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. ఎలాంటి అనుభవం లేకుండా ఇష్టారాజ్యంగా వ్యాధికి మించి రకరకాల మందులు రాసిస్తూ లక్షలు గడిస్తున్న ఆర్ఎంపీలపై ఆగ్రహించారు. వచ్చిరాని వైద్యంతో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమార్చనతో రాజకీయ నాయకుల సహకారంతో జిల్లాస్థాయి వైద్యాధికారుల ప్రోత్సాహంతో పేద ప్రజలకు వచ్చిరాని వైద్యం చేయడంపై తీవ్రంగా విమర్శించారు. ఆర్ఎంపి వైద్యం వికటించి మృతి చెందిన విజయకుమార్ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మృతి చెంది 5 రోజులు గడిచిన తర్వాత తీరికగా జిల్లా వైద్యాధికారిని భ్రమరాంబ దేవి విచారణకు రావడం ఆ సమయంలో ఆర్ఎంపీ వైద్యులు అందుబాటులో లేదని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. మృతుడు కుటుంబ సభ్యులను రాజకీయ ప్రోత్బలంతో భయపెట్టి మూడు లక్షలు ముట్ట చెప్పినట్లు రాయదుర్గం ప్రజలందరికీ తెలిసిన విషయమే అన్నారు. విచారణ సమయంలో ఆర్ఎంపీ వైద్యులకు సహకారం లేదని వెనక నుండి కొంతమంది నాయకులు బాధిత కుటుంబ సభ్యులతో వారికి అనుకూలంగా చెప్పించడం జరిగింది అన్నారు.కానీ డిఎంహెచ్వో వాస్తవాలు వెలుగులోనికి తీసుకురావాలని ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆర్ఎంపి వైద్యులపై తగు చర్యలు తీసుకునే వరకు పోరాటం చేస్తామన్నారు.

## మార్చి 12 ,13 హాలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**:రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు**

**హిందూపురం మార్చి 05 సూర్య న్యూస్** మార్చి 12 13వ తేదీలలో హాలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు





బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ దేశంలో 70 కోట్ల పైగా బి.సి జనాభా కలిగి కలిగి ఉన్నామని,మా బి.సి కులాలకు చట్ట సభలలో రిజర్వేషన్, 2 లక్షల కోట్ల బడ్జెట్ నిధులతో కేంద్ర మంత్రిత్వ శాఖ, అదే విధంగా దేశ న్యాయ వ్యవస్థలో ఎస్సీ, ఎస్టీ సోదరులకు కలిగివున్న కుల దూషణ చట్టాలు మా బీసీ కులాల ప్రజలకు కల్పించే రూపకల్పన చేయాలనీ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ డిమాండ్ల సాధనకై దక్షణ భారత దేశ ఓ.బి.సి సంక్షేమ సంఘం ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బి.సి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో చల్లో ఢిల్లీ నిర్వహిస్తున్నాము, ఈ సమావేశానికి దక్షణ భారత దేశం నుండి వివిధ బి.సి కులాలకు చెందిన నాయకులు విచ్చేస్తున్నారు , ఢిల్లీ నందు మార్చ్ 12,13 తేదీన బీసీ మేధావుల సదస్సు మొదలగు కార్యక్రమాలు ఆంధ్ర భవన్, అంబేడ్కర్ ఆడిటోరియం నందు నిర్వహిస్తున్నాము. కావున ఈ కార్యక్రమాల యొక్క గోడ పత్రికలను హిందూపురం నందు గోడపత్రికలు ఆవిష్కరణ చేశారు . అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా నుంచి అన్ని బి.సి కుల సంఘాలు కలసిరావాలని కోరుకుంటున్నాము. ఈ పార్లిమెంట్ సెషన్ సమావేశాలలో బి.సి బిల్లు ప్రవేశ పెట్టాలని భారత దేశ ప్రధానమార్చి 12 ,13 హాలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం. రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు, చలపతి. హిందూపురం మార్చి 5 మార్చి 12 13వ తేదీలలో హాలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ దేశంలో 70 కోట్ల పైగా బి.సి జనాభా కలిగి కలిగి ఉన్నామని,మా బి.సి కులాలకు చట్ట సభలలో రిజర్వేషన్, 2 లక్షల కోట్ల బడ్జెట్ నిధులతో కేంద్ర మంత్రిత్వ శాఖ, అదే విధంగా దేశ న్యాయ వ్యవస్థలో ఎస్సీ, ఎస్టీ సోదరులకు కలిగివున్న కుల దూషణ చట్టాలు మా బీసీ కులాల ప్రజలకు కల్పించే రూపకల్పన చేయాలనీ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ డిమాండ్ల సాధనకై దక్షణ భారత దేశ ఓ.బి.సి సంక్షేమ సంఘం ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బి.సి సంఘం సంయుక్త ఆధ్వర్యంలో చల్లో ఢిల్లీ నిర్వహిస్తున్నాము, ఈ సమావేశానికి దక్షణ భారత దేశం నుండి వివిధ బి.సి కులాలకు చెందిన నాయకులు విచ్చేస్తున్నారు , ఢిల్లీ నందు మార్చ్ 12,13 తేదీన బీసీ మేధావుల సదస్సు మొదలగు కార్యక్రమాలు ఆంధ్ర భవన్, అంబేద్కర్ ఆడిటోరియం నందు నిర్వహిస్తున్నాము. కావున ఈ కార్యక్రమాల యొక్క గోడ పత్రికలను హిందూపురం నందు గోడపత్రికలు ఆవిష్కరణ చేశారు . అదేవిధంగా శ్రీ సత్యసాయి జిల్లా నుంచి అన్ని బి.సి కుల సంఘాలు కలసిరావాలని కోరుకుంటున్నాము. ఈ పార్లిమెంట్ సెషన్ సమావేశాలలో బి.సి బిల్లు ప్రవేశ పెట్టాలని భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని కోరుతున్నామన్నారు. ప్రధాని మంత్రివర్యులు మన బీసీ కులానికి చెందిన ముద్దు బిడ్డ, వారి నేతృత్వంలో కేంద్రం నందు 23 మంది బీసీ కులాలకు చెందిన వారు మంత్రులుగా సేవలందిస్తున్నారు. కావున మనందరి ఐక్యమత్యంతో పోరాడి అందరి ఆమోదయోగ్యంగా బి.సి కులాల డిమాండ్లు సాధించుకోవాలి. ఇది సరైన తరుణం కావున అందరూ కలిసి మనబి .సి బిల్లును సాధించుకోవాలి. ఇప్పుడు కాక పోతే మరియప్పుడు భవిష్యత్తులో సాధించుకోలేము. బీసీ సోదరులారా మేల్కొండి, మన కులాల భలాని ఐక్యమత్యం చేసి సాధించుకుందాం. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నందు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ సమావేశాలలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ని, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ని అసెంబ్లీ జరిగే సమావేశంలో సి బిల్లు, బి పి జన గణన కావాలని తీర్మాణం చేసి కేంద్రానికి పంపాలని కోరుకుంటున్నాము. కావున బి.సి కులాల ప్రజానాయకులు, నాయకులు ఢిల్లీలో జరిగే కార్యక్రమం పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కె. వి చలపతి ,కె. రామచంద్ర ,పార్వతమ్మ, పద్మక్క ,కే .రామకృష్ణప్ప ,టి. గంగాధరప్ప ,భాస్కర్,నాగభూషణ,రామలింగప్ప,కగ్గల్లప్ప,ఉల్కలప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక రూలింగ్

**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వైఎస్ జగన్‌కు ప్రతిపక్ష హెూదా అంశంపై కీలక ప్రకటన చేశారు. ప్రతిపక్ష హెూదాపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హైకోర్టుకు కూడా వెళ్లారని స్పీకర్ తెలిపారు. ఇందులో సభాపతిని, శాసన వ్యవహారాల మంత్రిని ప్రతివాదులుగా చేర్చారని పేర్కొన్నారు. లోక్‌సభలో టీడీపీ నేత ఉపేంద్రకు ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చారనేది అవాస్తమన్నారు. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు.**

ఏపీ అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక రూలింగ్ ఇచ్చారు. బెదిరింపులు, అభియోగాలతో జగన్ తనకు లేఖ రాశారన్నారు. ప్రతిపక్ష హెూదా ఇవ్వాలంటూ అవాకులు చెవాకులు పేలారు. స్పీకర్‌కి హైకోర్టు సమన్లు ఇచ్చినట్టుగా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. స్పీకర్‌కి దురుద్దేశాలను ఆపాదించడం సభా హక్కుల ఉల్లంఘనే అవుతుందన్నారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌ను క్షమిస్తున్నా. ఇక ముందు కూడా జగన్ ఇలాగే వ్యవహరిస్తే ఏం చేయాలో సభకే వదిలిపెడుతున్నానని అన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. 10శాతం సీట్లు రాకుండా గతంలో



ఎవరికీ ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని గత చరిత్రను కూడా స్పీకర్ గుర్తు చేసారు. కనీసం 18 సీట్లు రాకుండా ప్రతిపక్ష హెూదా రాదని.. ఇది జగన్‌కు కూడా తెలుసని చెప్పారు స్పీకర్. గతంలోనూ ఎవరికీ ఇవ్వలేదని తెలిసి కూడా జగన్ ఇలా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రతిపక్ష హెూదాపై జగన్ హైకోర్టుకు కూడా వెళ్లారు. జగన్ పిటిషన్ విచారణకు తీసుకోవాలా.. వద్దా అనే దశలోనే ఉంది. న్యాయ ప్రక్రియ కొలిక్కి వచ్చేవరకు వేచి చూద్దామకున్నా. కానీ కొన్ని రోజులుగా జగన్ సహా వైసీపీ సభ్యులు చేసిన వ్యాఖ్యలు, ఆరోపణలు గందరగోళానికి దారి తీస్తున్నాయి. తప్పుడు ప్రచారానికి తెరదించేందుకు రూలింగ్ ఇస్తున్నానని అన్నారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి నుంచి ఆశించడం తప్పు. సభకు దూరంగా ఉంటున్న ఎమ్మెల్యేలు.. ప్రజలు తమను ఎందుకు గెలిపించారో ఆలోచించాలి. సభకు రాకుంటే తమ నియోజకవర్గ ప్రజల సమస్యలు ఎవరు లేవనెత్తుతారు? ఇవన్నీ గ్రహించి సభకు రావాలని వైసీపీ సభ్యులను కోరారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు.

## మరీ ఇంత దారుణమా.. ప్రాణాలు తీస్తున్న వడ్డీ వ్యాపారులు..

**వెలుగులోకి భయంకర నిజాలు..**

వ్యాపారం కోసం తీసుకున్న అప్పు భారమైంది. అప్పు తీర్చడానికి సమయం కావాలని అడిగినా.. వడ్డీ వ్యాపారులు వినలేదు. యమకింకరుల వలే రెచ్చిపోయారు. పాశవికంగా దాడులకు పాల్పడ్డారు. వడ్డీ వ్యాపారుల దాడిలో ఒకరు చనిపోగా మరొకరు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన ఏపీలో సంచలనంగా మారింది. సత్తెనపల్లికి చెందిన తరుణ్ రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు హెూటల్ బిజినెస్ కూడా చేస్తుంటాడు. కొద్దీ కాలం క్రితం బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెంకు చెందిన వడ్డీ వ్యాపారి చిన మాబు అలియాస్ నన్నే వద్ద మూడు నెలల క్రితం నలభై లక్షల రూపాయలు వడ్డీకి తీసుకున్నాడు. వారం రోజుల క్రితం నన్నే నలభై లక్షలకు వడ్డీతో కలిపి కోటి రూపాయలు ఇవ్వాలని అడిగాడు. డబ్బులు తరుణ్ ఇవ్వలేకపోవడంతో అప్పటి నుండి నన్నే తరుణ్ ను వేధిస్తున్నాడు. వారం రోజుల క్రితం నన్నే మరో ముగ్గురు కలిసి తరుణ్ ను కిడ్నాప్ చేశారు. కారులో వివిధ చోట్లకు తిప్పి తీవ్రంగా కొట్టారు. చేతిపై మణికట్టు వద్ద మేకును కొట్టారు. మలద్వారం గుండా ఇనుప రాడ్ ను దించారు. అంతే కాకుండా డబ్బులు ఇవ్వకపోయినా, పోలీసులకు చెప్పినా తరుణ్ ను చంపేస్తామంటూ తండ్రి అంజినేయ శ్రీనివాస్ కు ఫోన్ చేసి బెదిరించారు.. దీంతో ఆయన చేసేదేం లేక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు తరుణ్ ను పేరేచర్లలో బంధించినట్లు గుర్తించి రైడ్ చేసి నిందితులను పట్టుకున్నారు. బాధితుడు తరుణ్ ను మెరుగైన వైద్యం కోసం సత్తెనపల్లి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ముగ్గురిపై కిడ్నాప్, హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే భయాందోళనకు గురయిన తరుణ్ బంధువులు ఈ సంఘటన మాట్లాడేందుకు నిరాకరిస్తున్నారు. మరోక ఘటనలో సత్తెనపల్లి మండలం పాకాలపాడుకు చెందిన అంజిబాబు రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో సత్తెనపల్లికి చెందిన వడ్డీ వ్యాపారి మహ్మద్ సుభాని అలియాస్ సుప్రీంకు పన్నెండు లక్షలు బాకీ పడ్డాడు. ఈ అప్పు తీర్చులేకపోవడంతో అంజిబాబు హైదరాబాద్ మకాం మార్చాడు. అప్పటి నుండి సుప్రీం.. అంజిబాబు కోసం ఎదురుచూస్తున్నాడు.

### 5వ రోజు జిల్లాలో కొనసాగుతోన్న...

# మహిళా సాధికారిత వారోత్సవాలు

**కర్నూలు మార్చి 05సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవమైన మార్చి 8 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మహిళా సాధికారిత వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో







భాగంగా జిల్లాలోని ఆయా పోలీసుల ఆధ్వర్యంలో కళాశాలలు, పాఠశాలల్లో మహిళ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా కర్నూలు మహిళా పియస్ పోలీసులు కర్నూలు సెయింట్ జోసఫ్ కళాశాల విద్యార్థినులకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. మహిళా చట్టాలు , ఫోక్సో యాక్ట్ , సామాజిక మధ్యమాలు మరియు సైబర్ క్రైమ్ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీసు సిబ్బంది సహాయం,సహకారాలు ఉంటాయని పోలీసు అధికారులు తెలియజేశారు.మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్ లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181,పోలీస్ హెల్ప్ లైన్:100 / 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930 , పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 7777877722 కు నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలియజేశారు.

### జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని

# బలోపేతం చేయండి

**విక్రమ సింహపురి యూనివర్సిటిలో మౌలిక సదుపాయాల కొరత**

**ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు... ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఉపయోగం**

**సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్**

**నూతన కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తామని వెల్లడి-శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు/ కోవూరు మార్చి 05 సూర్య న్యూస్** గత ప్రభుత్వ అనాలోచితంగా తీసుకొచ్చిన కారణంగా నెల్లూరు జిల్లాలో దశాబ్దాల చరిత్ర కలిగిన ఎన్నో ఎయిడెడ్ కళాశాలలు



మూతపడ్డాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుధవారం ఆమె శాసనసభలో జిల్లాలోని పలు విద్యా సంబంధ సమస్యలను ప్రస్తావించారు. నెల్లూరు జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల మాత్రమే ఉందని, పురుషుల డిగ్రీ కళాశాల లేకపోవడంతో ప్రైవేట్ విద్యా సంస్థలల్లో చదవడం పేద విద్యార్థులకు భారంగా మారిందన్నారు. చాలా డిగ్రీ కళాశాలలో హిస్టరీ, ఎకనామిక్, కామర్స్ లాంటి ఆర్ట్స్ విభాగాలు లేకపోవడంతో గ్రూప్-1 లాంటి పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సమస్యగా ఉందని ఆమె సభ దృష్టికి తెచ్చారు. జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేదని, విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఇంజనీరింగ్, ఫార్మా కళాశాలలకు అనుమతులు వచ్చినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఏర్పాటు కాలేదన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీలో ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలను ఏర్పాటు చేసి జిల్లాలో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఆమె విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ని కోరారు. టీచింగ్, నాన్ టీచింగ్ విభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దాదాపు 2 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసించే విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు ఒక హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆమె అభ్యర్ధించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తులకు రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సమాధానమిచ్చారు. త్వరలోనే ఉన్నత విద్యా రంగంలో సమూల మార్పులు చేసి సంస్కరణలు తీసుకొస్తామన్నారు. చాలా చోట్ల ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తక్కువగా ఉన్నాయని, ప్రభుత్వ కళాశాలలను ఇండస్ట్రీలలో అనుసంధానం చేసి కొత్త కళాశాలల ఏర్పాటుతో పాటు అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు సైతం ఎయిడెడ్ కళాశాల నుంచే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ఎయిడెడ్ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకువస్తామన్నారు. విక్రమ సింహపురి యూనివర్సిటీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది నియామకాలను చేస్తామని హామీ ఇచ్చారు.

# ట్రిపుల్ ఐటీ విద్యార్థిని పై లైంగిక వేధింపులు

**వేంపల్లి మార్చి 05సూర్య న్యూస్** : జిల్లా లోని ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ లో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ, ఒంగోలు ట్రిబుల్ ఐటీ ఫిజిక్స్ ఒప్పంద



అధ్యాపకుడు తిరుపతిరావు,విద్యార్థిని ఫిర్యాదు మేరకు ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ లో ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని ఉద్యోగానికి రాజీనామా చేసి వెల్లిపోయిన ఫిజిక్స్ లెక్చరర్ తిరుపతిరావు వివరాలను వెల్లడించిన ఎస్సై తిరుపాల్ నాయక్ తదితరులు ఉన్నారు.

# గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి

**:జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**

**బనగానపల్లె మార్చి 05 సూర్య న్యూస్** జిల్లా వ్యాప్తంగా రైతుల పొలాల్లో జరుగుతున్న గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ రెవెన్యూ, సర్వే శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం బనగానపల్లె మండలం, నందివర్గం గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెవెన్యూ, సర్వే శాఖల అధికారులను ఆదేశించారు.ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే



పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర్ణ కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. చేపట్టిన సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, మ్యుటేషన్ ట్రాన్స్‌యాక్షన్స్ సంబంధిత దరఖాస్తులను కూడా దరఖాస్తులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. తాసిల్దార్, సర్వే అధికారులు, గ్రామ రైతులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**జగ్గయ్యపేట మార్చి05 సూర్యన్యూస్** జగ్గయ్యపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని బుధవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) ప్రభుత్వాన్ని



కోరారు.పట్టణంలో ఎయిడెడ్ కళాశాలగా ఉన్న ఎస్జీఎస్ కళాశాల గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రైవేట్ కళాశాలగా మారిందన్నారు. పాలకవర్గం అనుమతిస్తే అక్కడే ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలని,గతంలో ప్రభుత్వ నిధులతో ఎస్ జి ఎస్ కళాశాలలో పలు భవనాలు, ఆడిటోరియం నిర్మించారని తాతయ్య అన్నారు.లేని పక్షంలో ప్రభుత్వ భూమిలో కొత్త కాలేజీ ఏర్పాటు చేయాలని కోరారు.

# కే టి ఎస్ క్రీడాకారుడు ఎంపిక



**రాయదుర్గం మార్చి 05 సూర్య న్యూస్** స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ వినయ్ సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ ర ఘు రా మ మూర్తి తెలియజేశారు. ఈ అబ్బాయి తమిళనాడులోని పెరియర్ యూనివర్సిటీ, శేలం నందు జరిగిన హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. ఈ అబ్బాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందము అభినందనలు తెలియజేశారు.

### అన్న క్యాంటీన్ సందర్శించిన...

# మునిసిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు


**చిలకలూరిపేట మార్చి 05 సూర్య న్యూస్** పట్టణంలోని పురుషోత్తమ పట్నం నందు ఉన్న అన్న క్యాంటీన్ ను బుధవారం నాడు మున్సిపల్ కమీషనర్ పి .శ్రీ హరి బాబు సందర్శించి



అక్కడే టిఫిన్ చేసి నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అతి తక్కువ రుసుము తో నాణ్యమైన ఫలహారాలను అందుబాటులో ఉంచిందని పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గారి ప్రత్యేక చొరవతో మూడు అన్నా క్యాంటీన్ ల ద్వారా వీలైనంత ఎక్కువ మందికి ఆకలి బాధలు లేకుండా నాణ్యమైన భోజనం అందు బాటులో ఉంచటం జరిగింది, కావున అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు కూడా, ప్రభుత్వము ప్రతిష్టాత్మకం అన్న క్యాంటీన్ లను నిర్వహణను చేపట్టిందని అని తెలిపారు. తదుపరి అన్న క్యాంటీన్ పరిసరాలు శుభ్రంగా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అక్కడ సిబ్బంది కి ఆదేశించారు.

# పి ఆర్ టి యు శ్రేణుల సంబరాలు

**చాగలమర్రి మార్చి 05 సూర్య న్యూస్:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గాదె శ్రీనివాస నాయుడు విజయం సాధించడంతో పి ఆర్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ బొడ్డు రవీంద్రారెడ్డి



హర్షం చేస్తూ కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిత్ర సంఘాల సహకారంతో ఈ గెలుపు సాధ్యమైంది అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 వ పి ఆర్ సి అమలు చేయాలని తక్షణమే ఐఆర్ 30% ప్రకటించాలని పెండింగ్ డీఏలు విడుదల చేయాలని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మౌలాలి ప్రధాన కార్యదర్శి ఆంజనేయ రెడ్డి సీనియర్ నాయకులు జిల్లా నాయకులు ఓబుళపతి,హరినాథ్ రెడ్డి, సుబ్బరాయుడు, రవి ప్రకాశ్ రెడ్డి , దాదా పీర్,నబి సాహెబ్ , రవిశంకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,దస్తగిరి లక్ష్మయ్య, మరియు సురేష్ బాబు తదితరులు పాల్గొనడం జరిగింది.

### మార్చి 31తేదీ లోగా 100శాతం పన్నుల వసూళ్లే

# లక్ష్యంగా పనిచేయాలి

**ఏప్రిల్ 15నుంచి పట్టణంలో ప్రతి రోజూ తాగునీటి విడదల**

**అధికారులు ఈ దిశగా సమాయుత్తం కావాలి**

**ప్రజలకు జవాబుదారిగా వ్యవహరిస్తూ సమస్యలు పరిష్కరించాలి:మున్సిపల్ ఆర్‌డీ హరికృష్ణ**

**చిలకలూరిపేట మార్చి 05 సూర్య న్యూస్** ప్రజలకు జవాబుదారిగా వ్యహరిస్తూ, ప్రజల సమస్యలను పెండింగ్ లేకుండా పరిష్కరించటానికి అధికారులు, ఉద్యోగులు కృషి చేయాలని



మున్సిపల్ ఆర్‌డీ హరికృష్ణ కోరారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన రెవి న్యూ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. మార్చి 31వ తేదీలోగా 100 శాతం పన్నులు వసూలు చేయాలి ఈ సందర్భంగా ముందుగా రెవిన్యూ విభాగం అధికారులు, ఉద్యోగులతో ఆర్‌డీ హరికృష్ణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల వసూలులో వేగం పెంచాలని, మార్చి 31వ తేదీ నాటికి 100 శాతం పన్నుల వసూళ్లు టార్గెట్ గా నిర్ధేశించుకోవాలని సూచించారు. పన్నుల వసూళ్లలో అలసత్వం ప్రదర్శించే ఉద్యోగులు, సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పెండింగ్ పన్నుల వసూళ్లకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజూ పన్నుల వసూళ్లపై సమీక్షించాలని, వసూళ్లలో వెనుక బడ్డవారిపై సిబ్బంది, ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

**ఏప్రిల్ 15 నుంచి ప్రతి రోజూ పట్టణంలో తాగునీటి సరఫరా..** రానున్న వేసవికి సంబంధించి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఆర్‌డీ హరికృష్ణ ఆదేశించారు. ఇంజినీరింగ్ విభాగం అధికారులు, ఉద్యోగులతో సమీక్ష నిర్వహించిన ఆయన పట్టణంలో లీకులను సరిచేసి, రానున్న ఏప్రిల్ 15 తేదీ కల్లా ప్రతి రోజూ నీటి సరఫరా జరిగటానికి సమాయుత్తం కావాలని ఆదేశించారు. లీకుల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అటువంటి లీకులను యుద్ధ ప్రాతిపదికన సరిచేయాలని సూచించారు. ప్రస్తుతం పట్టణంలో రోజు మార్చి రోజు తాగునీరు విడదల చేస్తున్నారన్నారని, ఏప్రిల్ 15 తేదీ నుంచి ప్రతి రోజూ తాగునీరు అందించేలా ప్రణాళిక బద్దంగా వ్యవహరించాలని కోరారు. అధికారులు ఈ దిశగా టార్గెట్ నిర్ధేశించుకొని పనిచేయాలని కోరారు. నీటి వృధాను తగ్గించాలని, వేసవిలో అధికారులు అప్రత్తంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు, మున్సిపల్ డీఈఈ షేక్ అబ్దుల్ రహీం, మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రసాయనాల వాడకాన్ని తగ్గించాలి

**విశిష్ట సంఖ్య కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి**

**మహానంది మార్చి 05 సూర్య న్యూస్** రైతులు రసాయనిక పురుగు మందుల వాడకాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వరి పంటకు అవసరమైన మేరకే యూరియా ఎరువులు వాడాలని, విచక్షణారహితంగా ఎరువులు వాడితే పంటను పురుగులు , తెగుళ్లు అధిక స్థాయిలో ఆశించే అవకాశం ఉందన్నారు. రబీలో పంట నమోదు చేయించుకున్న రైతులు మార్చి ఆరవ తేదీలోగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో, రైతు రిజిస్ట్రేషన్ చేయించుకుని 11 నెంబర్లతో కూడిన రైతు విశిష్ట సంఖ్యను పొందాలన్నారు. భవిష్యత్తులో రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉన్న రైతులకు మాత్రమే, వ్యవసాయ శాఖ ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని, రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు సేంద్రియ,ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, ఎరువులు వాడాలన్నారు.రైతులు తమ నేలను పరీక్షించుకోవడానికి ఏప్రిల్, మే నెలలు అనుకూలమైనవని, తప్పనిసరిగా తమ పొలాల్లోని మట్టిని పరీక్షించుకోవాలని తెలిపారు.ప్రతి రైతు నేషనల్ పెస్ట్ సర్వేలెన్స్ సిస్టమ్(NPSS app) యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని , తద్వారా పంటలో పురుగులు , తెగుళ్లు తెలుసుకోవడానికి, ఈ యాప్ చాలా ఉపయోగపడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రీనివాసరెడ్డి, వి ఏ ఏ లక్ష్మీకాంత్, రైతులు పాల్గొన్నారు.



సూర్య



# బిల్డర్స్ కన్స్ట్రక్షన్ రంగంలో లెటెస్ట్ టెక్నాలజీ అందిపుచ్చుకోవాలి

## ఎపి కన్స్ట్రక్షన్ ఎక్స్ పో- కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ కాన్ క్లేవ్ లో ఎంపి కేశినేనిన శివనాథ్ (చిన్ని)

**విజయవాడ మార్చి 05 సూర్య న్యూస్** అమరావతి నిర్మాణ విషయంలో సీఎం చంద్రబాబు చాలా విజన్‌తో ముందుకు వెళ్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. ఇందుకు సంబంధించిన టెండర్లు మరో మూడు నాలుగు రోజుల్లో ఓపెన్ చేయబోతున్నారు. ఈ సమయంలో బిల్డర్స్, కాంట్రాక్టర్స్ కి కన్స్ట్రక్షన్ రంగంలో లెటెస్ట్ టెక్నాలజీ పై అవగావన పెంచే విధంగా ఎపి కన్స్ట్రక్షన్ ఎక్స్ పో నిర్వహించటం చాలా సంతోషంగా వుంది. ఈ ఎక్స్ పో ద్వారా బిల్డర్స్ కన్స్ట్రక్షన్ రంగంలో లెటెస్ట్ టెక్నాలజీ అందిపుచ్చుకుని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడలో ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా మార్చి 4వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఏపీ కన్స్ట్రక్షన్ ఎక్స్ పోను బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ సందర్శించారు. ఈ ఎక్స్ పో కు విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కు ఎక్స్ నిర్వహకులు, షైనీ గ్రూప్ అధినేత షేక్ బాజీ స్వాగతం పలికారు. ఈ ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎక్స్ పోలో




నిర్వహించిన కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ కాన్ క్లేవ్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈజీ ఆఫ్ డూయింగ్ కన్స్ట్రక్షన్ బిజినెస్ విత్ యూజ్డ్ టెక్నాలజీ ఇదే ఎక్స్ పో లక్ష్యమన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలోని బిల్డర్స్ కి నిర్మాణ రంగంలో టెక్నాలజీ పై అవగాహన పెంచేందుకు ఈ ఎక్స్ పో చాలా దోహదపడుతుందన్నారు. నిర్మాణ రంగంలో కొత్త విధానాలు వచ్చాయని..ఆ సాంకేతికతను ఉపయోగించుకొని నిర్మాణాలు చేపడితే బాగుంటుందన్నారు. బిల్డర్స్ కాంట్రాక్టర్స్ కి లెటెస్ట్ టెక్నాలజీ ను పరిచయం చేసేందుకు ఇలాంటి ఎక్స్ పోలు మరిన్నీ రావాల్సిన అవసరం వుందన్నారు.ఎపిలో కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ పెరగబోతుంది.రాబోయే కాలంలో రాష్ట్రంలో ఇన్ ఫ్రా ప్రాజెక్టులు మాత్రమే కాకుండా స్టేడియాలు, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు రాబోతున్నాయన్నారు. కన్స్ట్రక్షన్ రంగంలో రాష్ట్రానికి హైదరాబాద్ ను మించిన గుర్తింపు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.పి.సి.ఆర్.డి.ఎ చీఫ్ ఇంజనీర్ ఎమ్.శ్రీనివాసరావు, ఐ.జి.బి.సి చైర్మన్ డాక్టర్ సందీపని, సి.ఎఫ్.ఐ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ బాబు, వింటర్స్ ప్రతినిధి ప్రీతిశర్మ, ఐ.ఐ.ఏ ప్రెసిడెంట్ వేణుగోపాల్, ఐ.సి.ఐ డైరెక్టర్ వి.జగదీష్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ, టిడిపి నాయకుడు మాజీ కార్పొరేటర్ కాకు మల్లిఖార్జున యాదవ్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు

**ఆళ్లగడ్డ మార్చి 05సూర్య న్యూస్** మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ వారి



ఆధ్వర్యంలో డి.ఎస్.పి కె ప్రమోద్ ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని విశ్వశాంతి హై స్కూల్లో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ భాష విశ్వశాంతి హై స్కూల్ కోఆర్డినేట్ మేడం వరలక్ష్మి లాయర్ తిరుపాల్ రెడ్డి సభా వేదికగా మహిళ సాధికారత కోసం వ్యాసరచన పోటీలు, వకృతత్వ పోటీలు, చిత్రలేఖనం పోటీలు విశ్వశాంతి హై స్కూల్ విద్యార్థులు కే పి జి హై స్కూల్ విద్యార్థులు, ప్రజ్ఞ హైస్కూల్ విద్యార్థులు డాక్టర్ అంబేద్కర్ గురుకుల ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు, కేవీ సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రజ్ఞ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు ఈ సందర్భంగా డి.ఎస్.పి ప్రమోద్ గారి సూచనలతో వారు చెప్పిన విధంగా నేటి విద్యార్థులే రేపటి భావి పౌరులుగా మహిళలు పురుషులు సమానమని భావన స్ఫూర్తిగా మహిళలను గౌరవించడం సోదరి భావంతో మెలగడం స్ఫూర్తిగా వారి సూచనల మేరకు క్రింది అంశాలను నిర్వహించడం జరిగింది.

**1)వ్యాసరచన పోటీ:-** విషయం...లింగ సమానత్వం మరియు పితృస్వామ్య నిబంధనలను ప్రోత్సహించుటలో మగవారి ప్రమేయము..ఆవశ్యకత

**2 )వక్తృత్వ పోటీ :-** 1.డిజిటల్ మాధ్యమాల ద్వారా వచ్చే ప్రమాదాలనుండి మహిళా వ్యక్తిగత గోప్యత రక్షణ యొక్క ఆవశ్యకత 2.ఆత్మరక్షణ ఒక ఎంపిక కాదు ఒక అవసరం 3.పనిచేసే ప్రాంతంలో మహిళలకురక్షణ ...మౌన వేధింపులను అతిక్రమించుట లేద అధికమించుట 4. బహిరంగ ప్రదేశంలో మహిళా రక్షణ సమస్యలు పరిష్కారములు 5.మహిళా రక్షణకు భరోసా కల్పించుటలో మగవారి పాత్ర చిత్రలేఖనం...లింగ సమానత్వం మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు అమిర్ భాష, విశ్వశాంతి హై స్కూల్ కోఆర్డినేటర్ వరలక్ష్మి, అడ్వకేట్ తిరుపాల్ రెడ్డి, వివిధ పాఠశాల మరియు కళాశాలల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

### పర్యాటకులకు స్వచ్ఛత, శుభ్రత కలిగిన సౌకర్యాలు కల్పించేందుకు

# స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ సిస్టం

**కర్నూలు మార్చి 05 సూర్య న్యూస్** పర్యాటకులకు స్వచ్ఛత, శుభ్రత కలిగిన సౌకర్యాలు కల్పించడం లక్ష్యంగా స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ ను ప్రకటించడం జరుగుతోందని జిల్లా



కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ (SGLR) సిస్టం పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తున్న హౌటల్స్,



రెస్టారెంట్లు, హౌమ్ స్టే లు, ధర్మశాలలు, లాడ్జి లకు స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ రేటింగ్ ను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, మానవ వ్యర్థాల నిర్వహణ, మురుగు నీటి నిర్వహణ ల ఆధారంగా వీటికి రేటింగ్ ప్రకటిస్తారన్నారు..టాయిలెట్ సదుపాయాలు వాటి నాణ్యత ప్రమాణాలు, సురక్షిత పారిశుద్ధ్య సౌకర్యాలు, ఘన,ద్రవ వ్యర్థాల నిర్వాహణ, తడి పొడి చెత్త వేరు చేసే విధానం లాంటి ప్రక్రియలను పరిశీలించడం జరుగుతుందన్నారు.ఆతిథ్య రంగంలో పరిశుభ్రత పాటించడం, పారిశుధ్యం కోసం మెరుగైన పద్ధతులను అవలంబించడం ఈ సిస్టమ్ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. పర్యాటక ప్రదేశాలలో పరిశుభ్రత, పారిశుధ్యం ఉండేలా దృష్టి పెట్టాలని, హొటల్‌లు, రెస్టారెంట్లు మొదలైన వాటిలో పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, సేవల వినియోగాన్ని ప్రోత్సహించాలని, పరిశుభ్రత గురించి పర్యాటకులకు అవగాహన కల్పించే విధంగా టూరిజం శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ లు ఈ అంశానికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఆతిథ్య సంస్థల స్టేక్ హెూల్డర్ లకు ఈ సిస్టమ్ గురించి జిల్లా, డివిజనల్ స్థాయిలో వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్, టూరిజం, పంచాయతీ అధికారులను ఆదేశించారు... డివిజనల్ స్థాయి కమిటీలు వారి పరిధిలో పర్యాటకులకు సౌకర్యాలు కల్పిస్తున్న ఆతిథ్య సంస్థలను పరిశీలించి నివేదికలను జిల్లా స్థాయి కమిటీ కి మార్చి 31 వ తేది లోపు నివేదికను పంపించాలని, వాటిని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజనల్ స్థాయి కమిటీ చైర్మన్ కు అయిన ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వర రావు, జిల్లా పర్యాటకశాఖ అధికారి విజయ, డిపిఓ భాస్కర్, ఏపీ టూరిజం కార్పొరేషన్ డిప్యూటీ మేనేజర్ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఘన విజయంతో కూటమి నాయకుల ఆధ్వర్యంలో సంబరాలు

### ఎమ్మెల్సీ ఘన విజయానికి సహకరించిన కూటమి నాయకు లందరికీ శుభాకాంక్షలు: దత్తుడు

**పెదపూడి మార్చి 05 సూర్య న్యూస్:** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో పెద్ద రామాలయం సెంటర్ వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో ఎన్డీఏ కూటమి



అభ్యర్థి అయిన పేరాబత్తుల రాజశేఖరం గారు విజయం సాధించిన తరుణంలో విజయానికి సహకరించిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు పెదపూడి మండల కరకుదురు నాయకులు అనంతరం కార్యాకర్తలు కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి మాజీ ఆత్మకమిటీ చైర్మన్ సింగినీడి నాగతిరుపతి రావు దత్తుడు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం ఘన విజయంలో కీలక పాత్ర పోషించిన మా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆయన ఆదేశాల మేరకు నియోజవర్గంలో మేము పనిచేయడం జరిగిందని ఈ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ 1,24,702 ఓట్లు సాధించి, తన సమీప ప్రత్యర్థిపై 77,461 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ గెలుపుతో నియోజకవర్గంలో కూటమి బలం మరింత పెరిగిందని అనపర్తి నియోజవర్గం పట్టభద్రులకు, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోడిసి చైర్మన్ సానా శ్రీను,పాఠంశెట్టి వెంకటేష్, అడబాల బుజ్జి, బుద్దాల మణికంఠ, ముమ్మిడి శ్రీను, కే గంగ,పేపకాయల రామకృష్ణ, తోటకూర చక్కర దొర, బండి శ్రీనివాస్, పేపకాయల సత్తిబాబు,మేడిశెట్టి రాజు, ఆకుల సత్తిబాబు, ఆకులు బాలు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ర్యాలీ

### కేశవ స్వామి లక్ష తులసి పూజ







**ఆత్రేయపురం మార్చి 05 సూర్య న్యూస్ :** ఘనంగా ర్యాలి గ్రామంలో లక్ష తులసి పూజ నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు పురుష రూప వెనకాల స్త్రీ రూపం కలిగి స్వయంభు వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో లక్ష తులసి పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. అర్చక స్వాములు వేద పండితులు వేదమంత్రాలతో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా,విశ్వక్షేన పూజ, పున్యాః వాచకం, మండపారాధన, అష్టోత్తర శత కలశ పూజ, శ్రీ స్వామి వారికి విశేష అభిషేకం, అనంతరం బాలభోగం, తులసి పూజ, శాంతి హెూమం, అనంతరం శాంతి హెూమం కళ్యాణం ఉత్సవం జరిపించారు. భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు తిలకించారు.

### కామ్రేడ్ జనార్దన్ రావు

# ఆశయాలను కొనసాగిద్దాం

#### ఏఐటీయూసీ (హెచ్-64) జనరల్ సెక్రెటరీ బండారు లక్ష్మయ్య

**శ్రీశైలం మార్చి 05 సూర్య న్యూస్** ప్రాజెక్టు కాలనీలో ఏఐటీయూసీ (హెచ్-64) జనరల్ సెక్రెటరీ బండారు లక్ష్మయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ నందు కామ్రేడ్ జనార్ధన్ రావు 22




వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూల మాలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనంపాటించారు. అనంతరం టీజీ హెచ్ 64 వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జనరల్ సెక్రెటరీ బండారు లక్ష్మయ్య మాట్లాడుతూ..కామ్రేడ్ జనార్దన్ రావు శ్రీశైలం డ్యాం నిర్మాణలో ఇరిగేషన్ పరిధిలో ఉద్యోగం చేస్తూ ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఎంప్లాయిస్,వర్కర్స్ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రధానంగా ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం పోరాటం చేశారని,ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని పేర్కొన్నారు.బడుగు బలహీన వర్గాల,నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కాలనీలు నిర్మాణం చేశారని అన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ ప్రజలు కామ్రేడ్ జనార్దన్ రావు ఆయన సేవలు మరువరు అని అన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్64 నాయకులు రామయ్య, కుమార్,శంకర్,శ్రీను,అబ్దుల్లా,గౌరీ తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ ఆరోగ్య వ్యవస్థలో

# పీఎంపీల పాత్ర కీలకం


**కాకినాడ బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్** కుటుంబ ఆరోగ్య వ్యవస్థ లో పీఎంపీ ల పాత్ర కీలకమని పీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు. కాకినాడ హెూటల్ ఆర్ఎల్ గ్రాండ్ లో బుధవారం కమ్యూనిటీ పారామెడిక్స్ మరియు ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ది పీఎంపీ అసోసియేషన్ కాకినాడ సిటీ, రూరల్, పెదపూడి మండలాల



ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సీహెచ్ ఏడుకొండలు అధ్యక్షతన సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశంనకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జాతీయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు మాట్లాడుతూ గ్రామాల్లో కుటుంబం లో ఎవరికి ఏవిధమైన అనారోగ్యం వచ్చిన ముందుగా స్పందించేది పీఎంపీ లేనని ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న పీఎంపీలు నిబద్ధతతో సేవలందించాలని సూచించారు.జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ పీఎంపీలు ఎప్పటికప్పుడు నూతన చికిత్స విధానాలపై అవగాహన పొంది ఉండాలని తప్పనిసరి గా తమ పరిధిలోనే ప్రాధమిక వైద్యం అందించాలని సూచించారు. స్థానిక న్యూరోస్టార్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్య నిపుణులు డా. మేకా అశోక్ కుమార్, డా. శివ సాయికుమార్, డా. సబీరా,డా. జీవీఎస్ఆర్బీఆర్ శాస్త్రులు,డా.డానీ లు హాజరై మాట్లాడుతూ అధునాతన వైద్య విధానాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పీఎంపీలు చేయు ప్రాధమిక వైద్యం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు, కాకినాడ జిల్లా అధ్యక్షులు కేఎస్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి ఎమ్డీ తానీషా,రాష్ట్ర మీడియా కన్వీనర్, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ.దేవానందం,మండల కార్యదర్శి కె. శ్రీనివాసరావు, కోశాధికారి ఎన్ రవికుమార్, కాజులూరు మండల అధ్యక్షులు జేవీవీ సూర్యనారాయణ, తాళ్ళరేవు కార్యదర్శి ఎస్కే. రహమాన్ షరీఫ్ లతో పాటు పీఎంపీ లు పాల్గొన్నారు.అనంతరం వైద్యులను సభ్యులు సత్కరించారు.

## నాగినిని అభినందించిన ప్రముఖులు

**జగ్గయ్యపేట మార్చి05 సూర్యన్యూస్** పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్లపాడు గ్రామానికి చెందిన కూచి నాగని సిఏ ఫలితాలలో ఆల్ ఇండియా రికార్డులు సాధించింది.ఈ



సందర్భంగా బుధవారం పారామౌంట్ అధినేత వెనిగళ్ళ సురేష్ కుమార్, ఆయన కుమారుడు వెనిగళ్ళ ప్రీతం బాబు, మాజీ ఎంపీటీసీ గూడపాటి శ్రీను, విద్యా కమిటీ చైర్మన్ పి రామకృష్ణ తదితరులు కూచి నాగినిని ఆమెను ఇంటి వద్ద కలిసి సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వదించారు.వారితోపాటు ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు కూచి నాగినిని అభినందించారు.

# శాంతి భద్రతల పరిరక్షణ సమాజ సేవ పోలీస్ వారి ప్రధాన విధి

## : జిల్లా ఎస్ పి.బిందు మాధవ్

**కాకినాడ బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్** ఉదయం జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ముగింపు పరేడ్ లో పాల్గొన్న కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ కాకినాడ జిల్లా సాయుధ దళాల వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ఫిబ్రవరి 15న ప్రారంభంమై మార్చి 5 న ఉదయం కాకినాడ జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు పరేడ్ తో ముగిసాయి. శాంతి భద్రతల రక్షణ లోను అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచి వేయడములో ఆర్మడ్ రిజర్వు పోలీసుల కృషి, సహకారం ఎంతో ఉందని తెలిపారు. జిల్లా సాయుధ దళాలు ముగింపు పరేడ్ లో మంచి ప్రతిభ ప్రదర్శించారని సిబ్బందిని అభినందించారు. గత రెండు వారాలుగా జరిగిన వార్షిక మొబలైజేషన్ కార్యక్రమంలో సిబ్బంది శారీరిక దృఢత్వం, ఆయుధాలతో డ్రిల్లు, ఫైరింగ్ లోను, మాబ్ ఆపరేషన్ లోను మంచి శిక్షణ పొందారని మనమంతా శాంతి భద్రతల పరిరక్షణ కు కృషి చేయాలని అందరూ మంచి ఆరోగ్యముతో ఉండటానికి ప్రతి రోజు వ్యాయామం చేయాలని ఆకాంక్షించారు. ఈ వార్షిక



మొబలైజేషన్ ముగింపు కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎంజేవి భాస్కర రావు, అదనపు ఎస్పీ ఎ ఆర్ శ్రీనివాస రావు, ట్రైనీ ఏ ఎస్ పి కుమారి సుస్మిత, ఐపీఎస్ ట్రైనీ డిఎస్పీ కుమారి జీవన, ఏపీపీఎస్ పరేడ్ కమాండర్ ఆర్




ఐ ఏ ఆర్ నరసింహ మూర్తి, ఆర్ ఐ ఎం టి వెంకట రావు, సాయుధ దళ సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### స్థానిక సమస్యల పరిష్కారానికి ఈనెల 8 నుండి జరుగు

## ప్రజా చైతన్య యాత్రలు జయప్రదం చేయండి:సిపిఎం

**ఆత్మకూర్ మార్చి 05సూర్య న్యూస్** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరుగు ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని




సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని డాక్టర్ ఏ ధనుంజయ మీటింగ్ హాల్ నందు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశం పట్టణ నాయకులు డి.రామ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల హక్కుల కోసం యాత్రలు గలవింపుతాయని అన్నారు. ప్రజా సమస్యల అధ్యయనం కోసం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం పట్టణంలో పర్యటించి సమస్యలపై అధ్యయనం చేస్తారని అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సూపర్ సిక్స్ వాగ్దానంలో ముఖ్యమైన ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించాలని ఉగాది నాటికి యువతకు నిరుద్యోగ భృతి మహిళలకు 1500 అమలు ప్రకటించాలని పాలకులు చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలకు నిధులు తగ్గింపు ద్వారా వాటిని కుదించే ప్రయత్నం చేశారని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు పట్టణంలో రెండు సెంట్లు ఇవ్వాలని గృహాలు నిర్మించుకునేందుకు ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. రక్షిత మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణం లో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని అన్నారు. కావున స్థానిక సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ప్రజా చైతన్య యాత్రలో సమస్యలను నాయకుల దృష్టికి తీసుకొని రావాలని, ఈ యాత్ర ద్వారా వచ్చిన సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 22వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాల వద్ద జరుగు ఆందోళన పోరాటాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు సిపిఎం పార్టీగా కోరారు. ఈ సమావేశం లో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ.సురేంద్ర, వీరన్న,షేక్ ఇస్మాయిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీ కెనాల్ ఆయకట్టుకు విఘాతం కల్పించవద్దు

### ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నీటిని నిలుపుదల చేయవద్దు:ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల మార్చి 05 సూర్య న్యూస్** ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా నీటి విడుదల ఆపవద్దని, నీటి విడుదల ఆపితే కేసి కెనాల్ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతారని,



కేసి కెనాల్ ఆయకట్టు రైతుల పంటలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి వెంటనే నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆమె కోరారు. కర్నూలు - కడప జిల్లాల పరిధిలో కేసీ కెనాల్ ఆయకట్టు క్రింద రైతులు రబీ సీజన్ లో సుమారు 90000 వేల ఎకరాలు పంట సాగుచేశారని, ఈ రబీ పంటలకు ఏప్రిల్ 30వ తేదీ వరకు నీరు అందించాల్సిన అవసరం ఉందని ఎంపీ శబరి అన్నారు. అయితే కృష్ణానదిలో నీటి ప్రవాహం తగ్గుతుందన్న కారణంతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసి కాలువలో నీటి విడుదలను ఆ పాలనుకోవడం సరికాదని, రబీ సీజన్ పంట చివరి దశకు వచ్చిందని నీటి నిలుపుదల చేయడం వల్ల సాగు చేసిన పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆమె వివరించారు. కేసి కెనాల్ ఆయకట్టు రైతుల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోతాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## కరకుదురులో ఉచిత వైద్య శిబిరం


**పెదపూడి మార్చి 05 సూర్య న్యూస్:** ఇంటర్నేషనల్ ఉమెన్సడే సందర్భంగా ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ వారి ఆధ్వర్యంలో మేడ్వే సంజీవి హాస్పిటల్ కాకినాడ




వారిచే పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో పాఠంశెట్టి కాశీ రాణి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనపర్తి నియోజక వర్గం మహిళ అధ్యక్షురాలు జుత్తుక సూర్య కుమారి విచ్చేసి ఈ కార్యక్రమం ప్రారంభించారు, ఈ సందర్భంగా జుత్తుక సూర్య కుమారి, పాఠం శెట్టి కాశీరాణి, పెండెం శ్రీదేవి, నూకల భానుమతి మాట్లాడుతూ పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠం శెట్టి కాశీ రాణి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ వారిని గ్రామానికి ఆహ్వానించడం జరిగిందన్నారు, మహిళలు ఎక్కువగా రక్త హీనతకు గురై ఆరోగ్యం సరిగ్గా ఉండకపోవడంతో మెడికల్ క్యాంపు నిర్వహించి వాళ్ల అందరికీ చెకప్ చేసి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగిందన్నారు, అతి మహిళా కూడా ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని, మనము అందరు కూడా గుర్తించాలని, చాలా కుటుంబాలలో ఈరోజు రక్తహీనతతో బాధపడుతున్నారని, ప్రతి ఒక్కరికి కూడా బ్లడ్ పర్సెంట్ తక్కువగా ఉంటుందని, తక్కువ కారణంగా తలనొప్పి, కళ్ళు తిరగడం సూచనలు ముందుగానే వస్తాయని, అవన్నీ గుర్తించి ముందుగానే తెలుసుకొని ప్రతి మహిళ కూడా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠంశెట్టి కాశీ రాణి, పాఠంశెట్టి శ్రీనివాస్, జుత్తుక సూర్య కుమారి, సింగినీడి దత్తుడు, సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు,కోసూరి విజయ, గుండు సత్యవతి, పాఠం శెట్టి వెంకటేష్, పాఠం శెట్టి త్రిమూర్తులు, అడబాల బుజ్జి, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలం (దేవస్థానం )మార్చి 05సూర్య న్యూస్** లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.కాగా ప్రతి బుధవారం,



సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## నీటి కొరత రాకుండా చూడండి: మండల ప్రత్యేక అధికారి శ్యామలమ్మ







**సి.బెళగల్ మార్చి 05 సూర్య న్యూస్**

మండలంలోని కొత్తకోట గ్రామంలో గ్రామ సచివాలయం, వాటర్ ట్యాంకులు,నీటి కొళాయిలను సి.బెళగల్ మండల ప్రత్యేక అధికారి శ్యామలమ్మ తనిఖీ చేశారు,శ్యామలమ్మ మాట్లాడుతూ అధికారులు గ్రామ ప్రజలకు వేసవికాలం సమీపిస్తుండడంతో నీటి కొరతను రాకుండగా చూడాలని,ప్రజలకు నీటిని అందుబాటులో ఉంచాలని తెలియజేశారు.అనంతరం జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇచ్చారా లేదా అని తనిఖీ చేశారు, ప్రతి కొళాయికి మీరు అందుతుందా లేదా అంటూ పరిశీలించారు,ఈ కార్యక్రమంలో సి.బెళగల్ మండలం మండల అభివృద్ధి అధికారి రాణెమ్మ, కోడుమూరు డిఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ గోనే నాయక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీల చలో విజయవాడ

## మార్చి 10 జయప్రదం చేయండి

### వేతనాలు పెంచాలని గ్రాడ్యుటి మినీల జీవోలు విడుదల చేయాలని డిమాండ్

**కాకినాడ బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం పిలుపుమేరకు మార్చి 10 అంగన్వాడి వర్కర్స్,







హెల్పర్స్ వేలాదిగా చలో విజయవాడ ధర్నాకు తరలి రావాలని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడాల పద్మ, ఎరుబండి చంద్రావతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్పిడి కి వినతి పత్రం సమర్పించారు.కచేరిపేట సిఐటియు కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి. బేబిరాణి హాజరై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలపై ప్రకటనలు చేయడం మినహా జీవోలు విడుదల చేయడం లేదని వేతనాల పెంపుపై మాట్లాడకుండా తప్పించుకుంటున్నారని విమర్శించారు. గత సంవత్సరం 42 రోజుల సందర్భంగా ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం మేరకు 2024 జూలైలో వేతనాలు పెంచాల్సి ఉందని సమ్మె శిబిరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు మంత్రులు సందర్శించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం చేయటం లేదన్నారు. మరోవైపు సెల్ఫోన్ యాప్ ల పేరుతో పని భారం విపరీతంగా పెంచారని సెంటర్ అద్దెలు, పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా అంగన్వాడీలపై ఆర్థిక భారం మోపుతున్నారని తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 చెల్లించాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మారుస్తూ జీవో విడుదల చేయాలని గ్రాడ్యుటీ అమలుకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆఫీస్ బేరర్స్ సమావేశంలో కోశాధికారి రమణమ్మ, ఎస్తేరురాణి, రాజేశ్వరి, దాడి బేబీ, చామంతి, నీరజ, వీరవేణి, ధనలక్ష్మి, దివ్య, రామలక్ష్మి, తులసి తదితరులు పాల్గొన్నారు.

### కొప్పాల రఘును వారి నివాసంలో కలిసిన

## సీనియర్ దళిత నేత కుడుముల సుబ్బారావు

**నెల్లూరు మార్చి 05సూర్య న్యూస్** ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీస్ యునైటెడ్ ఫారం రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ దళిత నేత, రిటైర్డ్ టీచర్ కుడుముల సుబ్బారావు గారు



బుధవారం నెల్లూరు నగరంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేన వ్యవస్థాపకులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘుని వారి నివాసంలో కలిసి వివిధ బడుగు బలహీనవర్గాల సమస్యలపై చర్చించడం జరిగింది.ఈ మేరకు ఏపీ యువజన విద్యార్థి జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కూరపాటి గోపాల్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గిరిజన సంక్షేమ హాస్టల్స్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలు మరియు బిసి సంక్షేమ హాస్టల్స్, మైనార్టీ గురుకుల పాఠశాల నందు సరైన వసతులు లేని కారణంగా వాటిపై వెంటనే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా మనందరం కలిసి కృషి చేయాలని వివరించారు.

### జైల్లో తక్కువ, బెయిల్ పై బయట ఉండే

## సీబీఐ దత్త పుత్రుడు జగన్

**నాడు జగన్ పరదాల్లో... నేడు పవన్ ప్రజల్లో**

**పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి జగన్‌కు లేదు**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**



**చిలకలూరిపేట మార్చి 05సూర్య న్యూస్ :** జైల్లో తక్కువ బెయిల్ మీద బయట ఎక్కువ ఉండే 420, క్రిమినల్, సీబీఐ దత్తపుత్రుడు జగన్, జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విమర్శించటం అంటే సూర్యుడిపై ఉమ్మి వేయడమేనని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల బాలాజి మాట్లాడుతూ పవన్ కల్యాణ్ పై జగన్ “ఆ మనిషి కార్పొరేటర్‌కు ఎక్కువ, ఎమ్మెల్యేకు తక్కువ” అంటూ మాట్లాడటం జగన్ అహంకారానికి పరాకాష్ట అని, అందుకే ప్రజలు ఆపార్టీకి 11 సీట్లు ఇచ్చి, కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని వెల్లడించారు.

**ప్రజల్లో పవన్‌కళ్యాణ్ ..పరదాల్లోఉన్న జగన్...** కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, డిప్యూటీ సీఎం గా ప్రజా రంజక పాలన అందిస్తున్న పవన్ కళ్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు ఆయన దిగజారుడు తనానికి నిదర్శమని బాలాజి అభివర్ణించారు. సార్వత్రిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ తో పోటీ చేసిన 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకున్న జనసేనాని పవన్‌కళ్యాణ్‌ను విమర్శించే అర్హత జగన్‌కు ఉందా అని ప్రశ్నించారు. నాడు పరదాల్లో దాక్కొని జగన్ పరిపాలన కొనసాగిస్తే.. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పవన్ కళ్యాణ్ నూతన చరిత్రను లిఖిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో జగన్ పవన్‌ను అసెంబ్లీగేటు దాటనివ్వను అంటూ చెప్పించారని, ప్రస్తుతం జగన్‌నే అసెంబ్లీకి రాకుండా వీధి నాటకాలు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి అనుచిత వ్యక్తిగత వ్యాఖ్యల వల్ల 150 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయారన్న ఇంగిత జ్ఞానం ఉండాలని హితవు పలికారు. కోర్టు అనుమతి లేకుండా పక్క దేశం కూడా పోలేని జగన్ .. ప్రజాదరణతో కొత్త చరిత్ర సృష్టించిన పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు.

## వరిగడ్డి వాముకు నిప్పు

**పామిడి మార్చి 05 సూర్య న్యూస్** మండల పరిధిలో పి కొత్తపల్లి గ్రామానికి చెందిన హరినాథ్ రెడ్డి అనే రైతు 50వేల రూపాయలు విలువచేసే గడ్డివామును గుర్తు తెలియని



వ్యక్తులు నిప్పంటించారు వివరాల్లో గెలితె ప్రతి సంవత్సరం మాదిరిగ ఈ సంవత్సరం కూడా రైతు పశువుల కోసం వరిగడ్డి కొని నిలువ చేసుకున్నారు పశువులకు కావాల్సిన వరిని గుర్తుతెలియత్తు నిప్పంటించడంతో దిక్కు తోచని పరిస్థితిలో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకొని రైతుకి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

### ఒత్తిడిని అధిగమించేందుకు మహిళా ఉద్యోగులకు

## క్రీడలు దోహదం :కలెక్టర్ షాన్ మోహన్

**కాకినాడ బ్యూరో మార్చి 05సూర్య న్యూస్** ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు తమ విధుల్లోని ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్( ఆంధ్రప్రదేశ్ నాన్- గెజిటెడ్, గెజిటెడ్ ఆఫీసర్స్) ఆధ్వర్యంలో జిల్లా క్రీడా మైదానంలో రెండు రోజుల పాటు మహిళా ఉద్యోగులకు నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై, స్పోర్ట్స్ మీట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్ రావులు ఆవిష్కరించారు. అనంతరం క్రీడలు ప్రారంభిస్తు జిల్లా కలెక్టర్ ప్రకటన చేసి బెలూన్స్ ఎగరవేశారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందాన్ని జిల్లా కలెక్టర్ ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి జండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ బుధ గురువారాల్లో రెండు రోజులు మహిళా ఉద్యోగులు తమ రోజువారి విధులను పక్కనపెట్టి వయసుతో సంబంధం లేకుండా అందరూ ఈ ఆటల పోటీలలో పూర్తిగా నిమగ్నం కావాలన్నారు. ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో మహిళాలు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిత్యం కార్యాలయాల్లోని విధులు, కుటుంబ



బాధ్యతలతో మహిళలు ఒత్తిడికి గురవుతూ ఉంటారన్నారు. శారీరకంగా బలంగా ఉన్నప్పుడే సరైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇతర జిల్లాల్లోని లేని మంచి సంస్కృతిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్ ప్రతినిధులు అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ క్రీడా పోటీలను భవిష్యత్తులను కొనసాగించేలా అసోసియేషన్ ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. ఎస్. లావణ్య కుమారి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమైనదన్నారు. మహిళలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే తమ కుటుంబాలను ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలరని ఆమె తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏపీఎన్జీజీవో అసోసియేషన్ అధ్యక్షులు జి. రామ్మోహన్ రావు మాట్లాడుతూ 2019 నుంచి మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం ప్రారంభించామన్నారు. కొవిడ్ కారణంగా రెండు సంవత్సరాలు ఈ క్రీడా పోటీలు నిర్వహించలేదని ఆయన తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ క్రీడా పోటీల్లో 12 రకాల వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులను ప్రోత్సహిస్తూ ఈ స్పోర్ట్స్ మీట్లో మహిళా ఉద్యోగులందరూ పాల్గొనేలా రెండు రోజులు ప్రత్యేకంగా సెలవు మంజూరు చేసినందుకు ఆయన ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఎన్జీజీవో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ శ్రీనివాసు, జిల్లా కార్యదర్శి పి. వెంకటకృష్ణ, ఏపీఎన్జీజీవో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎ. రామానాయుడు, బి. ఆశీర్వాదం, మహిళా విభాగం చైర్ పర్సన్ బి. సుజాత, జిల్లా కోశాధికారి వై. పద్మ మీనాక్షి, మహిళా విభాగం కన్వీనర్ ఎ. దేవి, వివిధ శాఖల ఉద్యోగుల అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి...

# విశేష అభిషేకం

**శ్రీశైలం (దేవస్థానం ) మార్చి 05సూర్య న్యూస్ :** లోక కల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం బుధవారం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి



అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్లు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

### పవన్ కళ్యాణ్ గురించి...

# మాటలు మంచిగా మాట్లాడండి

**ప్రజలు నిన్ను చీకొట్టారు అది మరిచిపోయావు జగన్**

**పామిడి మార్చి05 సూర్య న్యూస్** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై లెని పోనీ ఆరోపణలు చేస్తున్నావని జనసేన పార్టీ



నాయకుడు మణికంఠ జగన్ రెడ్డి పై నిప్పులు చెరిగారు గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ ని లేనిపోని మాటలు మాట్లాడిన వానికి ఇప్పుడు తగిన మూర్ఖం చెల్లించుకుంటున్నారు రాష్ట్ర ప్రజలు నిన్ను మీ పార్టీని చీ కొట్టిన మరలా మీరు పవన్ కళ్యాణ్ పై సెంటర్లు వేస్తే మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం ఎందుకంటే పవన్ కళ్యాణ్ కేంద్రంలో కూడా నాయకుడు అంటే పవన్ కళ్యాణ్ అని ప్రతి ఒక్కరూ చెబుతున్నారు మీరు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల కోసం కూటముతో చేయి కలిపి అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తుంటే మీరు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తూ ఉండటం మంచిది కాదు ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచేకే కు రాష్ట్ర ప్రజల 11 సీట్లకు మీరు కోలుకూ లేని షాక్ ఇచ్చాడు పవన్ కళ్యాణ్ క్రమశిక్షణ గల పవన్ కళ్యాణ్ విమర్శిస్తే రాబోయే రోజుల్లో ప్రజలు మరలా కూడా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలనని నియోజకవర్గ నాయకుడు మణికంఠ తెలియజేశారు.

## కేసీ ఆయకట్టు సాగులో ఉన్న పంటలను కాపాడుతాం

**జల వనరుల శాఖ మంత్రి నిమ్మల, ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్ తో మంత్రి ఫరూక్ భేటీ**

**కేసీ రైతుల సమస్యను వివరించిన మంత్రి ఫరూక్**

**నంద్యాల మార్చి05 సూర్య న్యూస్** ఉమ్మడి కర్నూలు జిల్లాలో కర్నూలు- కడప కెనాల్ ఆయకట్టు కింద సాగు చేసిన పంటలను కాపాడేందుకు అవసరమైన చర్యలు



చేపడతామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు.ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో రబీ సీజన్ లో వివిధ రకాల పంటలను రైతుల సాగు చేశారు. ఈ పంటలన్నీ ప్రస్తుతం వివిధ దశల్లో ఉన్నాయి.అయితే కేసీ కెనాల్ కు సాగునీటి విడుదలను అధికార యంత్రాంగం నిలిపివేసింది. దీంతో పంటలు సాగు చేసిన రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న విషయాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్, కార్యదర్శి రామసుందర్ రెడ్డి, ఈఎన్ సి వెంకటేశ్వరరావు లకు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు. బుధవారం మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రైతుల పరిస్థితిని సమగ్రంగా మంత్రి ఫరూక్ వివరించారు. ఈ విషయంపై మంత్రి నిమ్మల రామానాయుడు, ముఖ్య కార్యదర్శి సాయి ప్రసాద్ లు ఉమ్మడి కర్నూలు జిల్లా జలవనరుల శాఖ అధికారులతో కేసీ ఆయకట్టు లో పంటల పరిస్థితి,నెలకొన్న పరిస్థితులపై మాట్లాడారు. కేసీ కింద ఆయకట్టు లో పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేసీ కెనాల్ ఆయకట్టులో సాగుచేసిన రైతులు ఆందోళన చేద్దాల్సిన అవసరం లేదని, పంటలను కాపాడేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి ఫరూక్ వెల్లడించారు.

## రోడ్డు ప్రమాదం లో సాక్షి విలేఖరి కి తీవ్ర గాయాలు

**యాడికి మార్చి 05 సూర్య న్యూస్** పెద్దవడుగూరు మండలం అప్పేచెర్ల జాతీయ ప్రధాన రహదారిపై బుధవారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో యాడికి మండల సాక్షి విలేఖరి





శ్రీనివాసులు గౌడ్ తీవ్ర గాయాల పాలయ్యాడు వివరాల మేరకు చందన గ్రామం నుండి తన ద్విచక్ర వాహనంలో గుత్తి వైపు బుధవారం వేకువ జామున బయలుదేరి వెళ్లాడు అప్పేచెర్ల సమీపించగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోగా ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. దీంతో శ్రీనివాసులు గౌడ్ మరో వ్యక్తి కింద పడ్డారు శ్రీనివాసులు గౌడ్ కు తల, ముఖం మీద తీవ్ర గాయాలు కాగా వెనక కూర్చున్న మరో వ్యక్తికి కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. సమీపంలో సమాచారం అందుకున్న పెద్దవడుగూరు సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ హుటాహుటిన 108 వాహనానికి సమాచారం అందించాడు. గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి వాహనంలో తరలించారు.అయితే మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పరిస్థితి విషమించడంతో తిరిగి కర్నూలు ఆసుపత్రికి ప్రైవేటు అంబులెన్సులో తరలించారు.

# మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**సారధ్యం వహిస్తోన్న చర్ల పోలీసులు**

**చర్ల మార్చి 05 సూర్య న్యూస్:** మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత ప్రతిభను వెలికి తీసేందుకే పోలీసుల







ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ వెల్లడించారు. ఛత్తీస్గడ్ రాష్ట్రం సరిహద్దు ఏజెన్సీ గ్రామాల నుండి కూడా పెద్ద సంఖ్యలో జట్లు పాల్గొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే యువత ప్రతిభను బయటకు తీసుకొచ్చేందుకు చర్ల పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం నుండి మూడు రోజుల పాటు మండల స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభించారు. చర్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పంకజ్ పరితోష్ తోపాటు భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో ఇప్పటివరకు 49 గ్రామాల జట్లు నమోదు చేసుకున్నాయి. ఇందులో జిల్లాకు సరిహద్దులో ఉన్న చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాల్లో క్రీడాకారులను కూడా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. యువత చాలా మంది రక రకాల కారణాలతో చదువును మధ్యలోనే ఆపేసి పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నారని అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చి ప్రత్యేక గుర్తింపు సాధించాలని సూచించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని, గెలుపోటములు సహజమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో పుట్టి పెరిగి ఇటీవల మహిళల క్రికెట్లో తనదైన శైలిలో ప్రతిభను కనబరిచి టీమ్ ఇండియా వరల్డ్ కప్ సాధించేలా కృషి చేసిన గొంగిడి త్రిషను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత వారి ప్రతిభను చాటుకునేందుకుకు జిల్లా ఎస్పీ నేతృత్వంలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్యం రవాణా వంటి సౌకర్యాలను కల్పించేందుకు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం జిల్లా పోలీసు శాఖ ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అనంతరం భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ మాట్లాడుతూ... ఈ పాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పోలీసు వారు చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తూ వారి భవిష్యత్తును అందంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

### గుండె జబ్బుల అవగాహన ఉంటే మన

## ఆత్మీయులను కాపాడుకునే అవకాశం ఉంది

**ధర్మవరం మార్చి05 సూర్య న్యూస్ :** ధర్మవరం గుండె జబ్బుల అవగాహన ఉంటే మన ఆత్మీయులను కాపాడుకునే అవకాశం ఉందని స్పందన ఆస్పిటల్ అధినేత డాక్టర్. బషీర్



తెలిపారు. ఈ సందర్భంగా గుండెపోటు- నివారణ చర్యలపై పలు విషయాలను వారు తెలియజేశారు. ప్రజల్లో గుండె ఆరోగ్యం పట్ల అవగాహన గుండె జబ్బుల నివారణ పట్ల చైతన్యం కల్పించాల్సిన అవసరం అందరిమీద ఉందని తెలిపారు. మానవ శరీరంలో గుండె అతి ముఖ్యమైన భాగం అని, అన్ని వయసుల్లో మరణాలకు గుండె పనితీరు ప్రధాన కారణం అవుతోందని తెలిపారు. దాదాపు సంవత్సరములో 18.6 మిలియన్ల మరణాలకు గుండె జబ్బులే కారణమని స్పష్టం కావడం జరిగిందని తెలిపారు. గుండెకు ఐదు రకాల జబ్బులు ఉన్నాయని, శరీర అవయవాలకు గుండె నుండి రక్త ప్రసరణ జరిగే నాళాలకు కూడా జబ్బులు ఉన్నాయని తెలిపారు. గుండెపోటు లో గుండెకు రక్తం సరఫరా తగ్గినప్పుడు, పనిచేసేటప్పుడు చాతిలో నొప్పి వచ్చినప్పుడు, విశ్రాంతి సమయంలో తగ్గిపోతుంది అని తెలిపారు. గుండె కండరాలకు రక్తం సరఫరా మూసుకుపోయి కండరాలు దెబ్బతిన్నప్పుడే గుండెపోటు రావడం, విపరీతమైన చాతినొప్పి ,గందరగోళంగా అనిపించడం, చెమటలు పట్టడం, ఎడమచేతివైపు దవడలో నొప్పి, ఆయాసము, స్పృహ కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్కసారి గుండె కొట్టుకునే తీరులో కూడా మార్పులు రావడం జరుగుతాయని తెలిపారు. శరీరానికి వ్యాయామం తప్పనిసరి అని తెలిపారు. ఈ గుండె పోటులకు సమస్యను బట్టి ఒక్కో వయసులో ఆయా జబ్బులకు శాస్త్ర చికిత్స నిర్వహించడం, కృత్రిమ కవటాలను అమర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ఎంత త్వరగా గుండెపోటును గుర్తించగలిగితే తగిన వైద్యాన్ని ఆ సందర్భంలోనే సంప్రదించిన ఎడల అంతా మంచి ఫలితాలు కూడా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గుండె కండరాల జబ్బుల వల్ల గుండె-శరీర భాగాలకు గుండె రక్తాన్ని సరఫరా చేయలేక పోవడం వలన గుండె ఆగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. గుండెకు వచ్చే జబ్బులు కారణాలు ఏవైనా, లక్షణాలు దాదాపు ఒకేలా ఉంటాయని తెలిపారు. వైద్యులు సూచించిన మందులు తోపాటు వ్యాయామం, చికిత్సలను క్రమం తప్పకుండా పాటిస్తూ, నిర్ణీత సమయాలలో వైద్యులను తప్పక సంప్రదించడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చునని తెలిపారు. మన జీవన శైలిలో మార్పులు తప్పక ఉండాలని తెలిపారు. ధూమపానం, మద్యపానం వంటి ప్రమాదకరమైన అలవాట్లకు దూరంగా ఉండాలని, ఊబకాయం రాకుండా జాగ్రత్తపడి, బిపి, షుగర్ లాంటి జబ్బులను కఠినంగా నియంత్రించుకోవడం ద్వారా గుండె జబ్బుల దుష్ఫలితాలను దూరం చేసుకునే అవకాశం కలదని తెలిపారు. ఈ గుండె పోటులు రాకుండా ఉండాలి అంటే ప్రేమించే కుటుంబ సభ్యుల కోసం, మీ మీద ఆధారపడిన వారి కోసం తప్పక ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు.

### విద్యా సంవత్సరం ముగియకనే పట్టణంలో పలు పాఠశాలలు చేస్తున్న

# అడ్మిషన్లను అడ్డుకోండి

**ధర్మవరం మార్చి 05 సూర్య న్యూస్** పట్టణంలో విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి పలు పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం కావడంతో పాటు పెద్దపెద్ద ఫ్లెక్సీలతో పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, ఏఐఎస్ఓ రాష్ట్ర నాయకులు నిరంజన్, ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు




జగదీష్ మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే పలు పాఠశాలల యాజమాన్యం కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. తల్లిదండ్రులను మభ్యపెడుతూ వేలాది రూపాయల ఫీజులు వసూలు చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అసలే కరువు జిల్లా అయినప్పటికీ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులే ఉన్నందున మోసపోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు. కాబట్టి తక్షణమే పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేసినటువంటి ఫ్లెక్సీలను తొలగిస్తూ అక్రమ అడ్మిషన్లు కు పాల్పడుతున్న ప్రైవేటు విద్యా సమస్యలపై వేలు వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నవీన్, ఏఐఎస్బి నాయకులు భరత్, కిషోర్, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీకి చెత్త తరలించే రిక్షాలు బహుకరణ

**దాత దామెర్ల లక్ష్మీ కాంతారావు వితరణ.. అందజేసిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్** జిల్లా దాతల సేవలు అభినందనీయమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. కొండపల్లికి చెందిన ప్రముఖులు దాత దామెర్ల లక్ష్మీకాంతరావు రూ.1.50 లక్షల విలువైన చెత్తను తర లించే 5 రిక్షాలను వితరణ గావించారు. వీటిని శాసనసభ్యులు కృష్ణప్రసాదు బుధ వారం కొండపల్లి మున్సిపాలిటీకి అందజే శారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ వ్యాపారులు, ప్రముఖులు ఇటువంటి సేవా



కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దాత లక్ష్మీ కాంతారావు ని ప్రత్యేకంగా అభినందించారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు జమ

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...జిల్లాలో పక్కాగా భూముల రీ సర్వే ప్రక్రియ చేపడుతున్నాం:జిల్లా కలెక్టర్ ఆనంద్**

**మనుబోలు మార్చి 05 సూర్య న్యూస్** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు మద్దతు ధర కల్పించి 24 గంటల్లోనే ధాన్యం డబ్బులు జమ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ తెలిపారు. బుధవారం మనుబోలు మండలం పిడూరు, మనుబోలులో జిల్లా కలెక్టర్ పర్యటించారు. తొలుత పిడూరు గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. రీ సర్వే పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ రీ సర్వే సమాచారం మీకు అధికారులు చెప్పారా.మీ సమక్షంలో భూమికి కొలతలు వేసి హద్దులు చూపించారా ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా.. అని అడిగి తెలుసుకున్నారు. రైతులందరూ కూడా రీసర్వే పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మనుబోలు తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేసి రీ సర్వే దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం మనుబోలు రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, తేమ శాతాన్ని ఎలా నిర్ధారిస్తారో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ రైతులందరూ కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని





ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం విక్రయించి, సకాలంలో డబ్బులు పొందాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లర్లతో కూడా మాట్లాడినట్లు చెప్పారు. రైతులందరూ ధాన్యం ధర నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మరోసారి సూచించారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి జాయింట్ కలెక్టర్ నిరంతరం వీటిని పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకోవాలని అన్నదాతలకు పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలో 33 గ్రామాల్లో భూముల రీ సర్వే చేపడుతున్నామని, పక్కాగా రైతుల భూములకు హద్దులు నిర్ధారించేందుకు రెవెన్యూ బృందాలు గ్రామాల్లో పనిచేస్తున్నాయని చెప్పారు. రీసర్వే సమస్యలను కూడా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట మనుబోలు తాసిల్దార్ సుబ్బయ్య, ఏవో జహీర్, ఆర్ ఐ శ్రీకాంత్, వీఆర్ఓ శ్రీనివాసులు, సర్వేయర్ సోనియా, డిటి మంజుల తదితరులు ఉన్నారు.

## విచక్షణారహితంగా రైతులు...
# రసాయనిక పురుగు మందులు వాడరాదు

**: శాస్త్రవేత్త విజయప్రసాద్**

**గోపాలపురం మార్చి 05 సూర్య న్యూస్** రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వినియోగించవద్దని కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం కీటక విభాగ శాస్త్రవేత్త విజయ ప్రసాద్ తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో కొవ్వూరుపాడు, కరగపాడు గ్రామాలలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో సర్పంచ్ చిలకా లక్ష్మణ స్వామీ అధ్యక్షతన సమావేశం నిర్వహిం చారు.. శాస్త్రవేత్త విజయ ప్రసాద్ మాట్లాడుతూ రైతులుపంటల సాగు విధానంలో సమగ్ర సస్యరక్షణ లో రైతులు మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ వ్యవసాయం చేయాలని కోరారు. పురుగులు తెగుళ్ల వల్ల నష్టం వాటి ల్లినప్పుడు యాజమాన్య పద్ధతులు ప్రకృతిలో సహజంగా వేప పిండి వేప నూనె వంటి ఉత్పత్తులను వాడి పురుగులను నియంత్రించవచ్చని తెలిపారు. సమగ్ర సస్యరక్షణలో ఏర పం, జీవ నియంత్రణ కారకాలను, పొలంగట్లపై కలుపు నివారణ చేపట్టాలని, లింగాకర్షక బుట్టలు, దీపపు ఎరలు పెట్టీ పురుగులపై నిఘా ఉంచాలని, పర్యావరణ కాలుష్యం తగ్గించుటతోపాటు, ఆరోగ్యవంతమైన పంటను పండించడానికి, నికర ఆదాయం వస్తుందని అన్నారు. మండల వ్యవసాయ అధికారి బి రాజారావు మాట్లాడుతూకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు లబ్ధి పొందడానికి, రైతు ఆధార్, పొలం వివరాలు రైతు సేవ కేంద్రం కు తీసుకొని వెళ్లాలని,ఎన్ని రెవెన్యూ గ్రామాలలో ఎన్ని మండలాలలో, ఎన్ని జిల్లాల్లో పొలం ఉన్నప్పటికీ ఏదో ఒక రెవెన్యూ గ్రామంలో రిజిస్ట్రేషన్ చేయించు కోవాలన్నారు. ఉద్యాన శాఖకు సంబంధించి తుంపర్ల సేద్యం, శాశ్వత పందిరిలో కూరగాయలు వేసుకునే రైతులకు రాయితీల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ సహాయకులు సుజాత, ఉష, దేవరపల్లి ఉద్యాన విస్తరణాధికారి వివేక్, రైతులు పాల్గొన్నారు.

# బాల్య సంరక్షణ.. అంగన్వాడి ధ్యేయం

**తల్లులకు అవగాహన కల్పిస్తున్న అంగనవాడి కార్యకర్తలు**

**చిన్నారికి పుట్టినరోజు వేడుకలు జరుపుతున్న కార్యకర్తలు**

**రుద్రవరం మార్చి 05 సూర్య న్యూస్** బాల్య సంరక్షణ మరియు విద్య అంగన్వాడి ధ్యేయమని అంగన్వాడి కార్యకర్తలు అన్నారు. బుధవారం మండల కేంద్రం



రుద్రవరంలోని 7వ అంగన్వాడి కేంద్రంలో బాల్య సంరక్షణ మరియు విద్య(ఈ సి సి ఈ ) దే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బిడ్డకు న్యాయమైన ప్రారంభం అవసరం పిల్లల మెదడు అభివృద్ధి ఎక్కువగా మొదటి 6 సంవత్సరాలలో జరుగుతుందని మరియు భవిష్యత్తులో నేర్చుకోవడం ఆరోగ్యం మరియు జీవిత విజయం పునాది వేస్తుందన్నారు. అనంతరం బరువు తక్కువగా ఉన్న పిల్లలకు బరువులు ఎత్తులు వేసి తల్లులకు సరైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడి కేంద్రాలలో ప్రతిరోజు నేర్పించే ఆటపాటల విద్యను ప్రతి నెల 5వ తేదీన పిల్లలు తల్లులను వారి కుటుంబ సభ్యులను ఆహ్వానించి ప్రీస్కూల్ మెటీరియల్ ప్రదర్శించి పి పి 1, పి పి 2 బుక్స్ రాయించి పిల్లల ప్రోగ్రెస్ ను తల్లులకు చూపించడం జరుగుతుందన్నారు. అనంతరం 7వ అంగన్వాడి సెంటర్లో 3సంవత్సరాలు పూర్తయి 4సంవత్సరంలో అడుగు పెడుతున్న చిన్నారికి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు సువర్ణ ,సుశీల, మాబుచాన్ ,సుజాత, రసూల్ బి ,గురమ్మ, దేవమ్మ ,సరిత ,లక్ష్మీ నరసమ్మ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ
# మహిళా దినోత్సవ వేడుకలు

**హిందూపురం మార్చి 05సూర్య న్యూస్** విద్యార్థి యువత, కష్టపడే తత్వం పెంచుకొని, ఉన్నత స్థానాల్ని అధిరోహించాలని పట్టణ డిఎస్పి మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని , ముందస్తు మహిళా దినోత్సవాన్ని స్థానిక ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మహళా సాధికారక విభాగపు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రసంగిస్తూ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు, పోలీసు విభాగం వారు ఆయా డివిజన్లు, సర్కిల్ల పరిధిలో వుండే కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన పెంపొందించేందుకుగాను ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. సిడిపిఓ శాంతి మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలను గ్రామాల్లో వివరిస్తూ, సామాన్యులకు అవగాహన కల్పించే బాధ్యతను విద్యార్థులే తీసుకోవాలన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ మేనేజర్ హరికృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక నైపుణ్యాల కోర్సులను పూర్తిచేసి ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి వెంకటేసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ కరీం, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, పోలీసు సిబ్బంది, కళాశాల పూర్వ విద్యార్థి మరియు ఉపన్యాసకులు ఎం ఆర్ కవిత,మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం మహిళా చట్టాలపై ఇటీవల పోలీసు విభాగం వారు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విజేత విద్యార్థులకు డి.ఎస్.పి ప్రిన్సిపల్ చేతులు మీదుగా బహుకరించారు.

## జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయండి

**జనసేన పార్టీ సీనియర్ నాయకులు నల్లంశెట్టి యానాధయ్య**

**రైల్వే కోడూరు మార్చి05 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకులు నల్లంశెట్టి యానాదయ్య పిఠాపురం లో మార్చి 14వ తేదీన జరగబోయే జనసేన



12వ ఆవిర్భావ సభ జయప్రదం చేయాలని నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులకు కార్యకర్తలకు,మహిళలకు, జన సైనికులకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడు మా పవన్ కళ్యాణ్ అని, ఒక పార్టీని 12 సంవత్సరాల పాటు కాపాడుకుంటూ రెండు చోట్ల ఓడిపోయి బాధలో ఉన్న పార్టీ కార్యకర్తలకు అభిమానులకు భరోసానిస్తూ ధైర్యాన్నిస్తూ ఈరోజు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులుగా మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు గా తన విధులు నిర్వహిస్తూ 2024వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో తనదైన ముద్ర వేసి 21 అసెంబ్లీ స్థానాలు రెండు పార్లమెంటు స్థానాలు గెలిచి తన సత్తాను దేశం నలవైపులా చాటిన మహోన్నతమైన వ్యక్తి మా నాయకుడిని కొనియాడారు. అంతేకాకుండా పార్లమెంట్ సర్వసభ్య సమావేశంలో సాక్షాత్తు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పవన్ కళ్యాణ్ ఒక తుఫాన్ అని సంబోధించడం జనసేన పార్టీలో ఉన్నందుకు మేము చాలా గర్వపడుతున్నామని తెలిపారు. సనాతన ధర్మం కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటమటిమ దేశంలోని ప్రతి ఒక్క భారతీయునికి మన దేశ సంస్కృతిని ఇనుమడింపజేసేలా ఉందన్నారు. కావున జనసైనికులారా మార్చి 14వ తేదీన పిఠాపురం చిత్రాడలో జరగబోయే మన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు విజయ గర్వంతో కదలి రావాలని నల్లంశెట్టి యానాదయ్య పిలుపునిచ్చారు.

# ఈనెల 11న చలో విజయవాడ

## ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్

**చింతలపూడి మార్చి05 సూర్య న్యూస్** రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యల పట్ల చర్చించని అసెంబ్లీ సమావేశాలను ఎండగడుతూ మార్చి 11,న చలో విజయవాడ ధర్నాచక్ లో మహా ధర్నాను చేపడతామని ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్, చింతలపూడి నగర పంచాయతీ యూనియన్ సమావేశం వెలగాడ అనురాధ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశంలో పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ రంగం లో పనిచేస్తున్న పారిశుధ్య ఇంజనీరింగ్ సమస్యలపై ఈ అసెంబ్లీ సమావేశంలో చర్చకే రాకుండా ప్రభుత్వం నడుపుతూ న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 38.000వేలమంది ఔట్సోర్సింగ్ విభాగంలో కార్పొరేషన్ లో మున్సిపాలిటీలలో నగర పంచాయతీలలో పనిచేస్తున్నారని పర్మినెంట్ ఉద్యోగస్తులు సంబంధించి పెండింగ్లో ఉన్న నాలుగు సంవత్సరాల సరెండర్ లీవ్ ల విడుదలపై గాని, పెండింగ్ లో ఉన్న డిఏల విడుదలపై గాని బడ్జెట్లో ప్రస్తావనే లేదన్నారు. ఫిబ్రవరి 6 న రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై ఆప్కాస్ రద్దు పరిచి రెండు బడా కంపెనీలకు నిర్వహణకు అప్పగించినట్లు ప్రకటించడం దుర్మార్గమన్నారు. దశాబ్దాలుగా ఔట్సోర్సింగ్ మున్సిపల్ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలని గానీ గతంలో చంద్రబాబు ప్రభుత్వం 279 జి.ఓను. నిన్నటి జగన్ ప్రభుత్వం ఆప్కాస్ ను, నేడు కూటమి ప్రభుత్వం పడా కంపెనీలంటూ తిరిగి ప్రైవేట్ జపం చేస్తున్నారు గుత్తా పెట్టుబడిదారులకు సంపద సృష్టించే యంత్రాలు గా కార్మికులు ను చూడడం సరైనది కాదన్నారు. పని భద్రత లేకుండా చేసే ప్రభుత్వం కుట్రలను





అడ్డుకుంటామన్నారు. మున్సిపల్ రంగాల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పారిశుధ్యం ఇంజనీరింగ్ వీరందరినీ పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ కార్మికుల స్థానల్లో నూతన రిక్రూట్మెంట్ లేకపోవడం వెరసి పనిచేస్తున్నటువంటి తక్కువగా ఉన్న సిబ్బందిపైనే పని భారం తీవ్రంగా పడడంతో కార్మికులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. కనుక సత్వరం జనాభా అనుగుణంగా కార్మికుల శాతాన్ని పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఏడాదికాలంగా ఔట్సోర్సింగ్ సిబ్బంది మరణించిన రిటైర్మెంట్ అయినటువంటి వారి స్థానంలో వారి కుటుంబ సభ్యుల పేర్లు ఆప్కాస్ నమోదు కాకుండా పోవడంతో కార్మిక కుటుంబాలు ఎటువంటి ఆసరా లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. సత్వరం వారి కుటుంబ సభ్యులచే ఖాళీ స్థానాలను మున్సిపాలిటీలలో భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు గత మున్సిపల్ సమ్మెలో నాటి ప్రభుత్వం యూనియన్లతో మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది వేతనాల పెంపు తొలగించిన సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయడానికి చేసుకొన్న ఒప్పందాన్ని నూతన కుటమి ప్రభుత్వం అమలు చేయాలని 9 మాసాలుగా పలుమార్లు విన్నవించిన ఆందోళనలు చేసిన రాష్ట్రం ప్రభుత్వం కు చెవిటోడి ముందు శంఖం ఊదినట్లే అవుతుందన్నారు ఈ దశలో ఫిబ్రవరి 17 నుండి నేటి వరకు వివిధ రూపాల్లో ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆందోళన నిర్వహించి మార్చి 11,న చలో విజయవాడ కార్యక్రమం చేయడానికి సిద్ధం అయ్యామన్నారు. రాష్ట్రం లోని వివిధ మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీ కార్మికులు ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఏ.పీ. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యనిర్వక అధ్యక్షులు టి బాబు మాట్లాడుతూ చింతలపూడి నగర పంచాయతీలో మున్సిపల్ వర్కర్స్ కి ఈ రోజుకి 21,000లు అందడం లేదు 15,000 జీతం ఇస్తున్నారు. చింతలపూడి నగర పంచాయతీ జనాభాకి అనుగుణంగా సిబ్బంది సంఖ్య పెంచాలని వారు ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు బంగారు దుర్గాప్రసాద్, ఎలగాడి అనురాధ ఓరత్త బాలు,బొచ్చ రాజేష్ కుమార్ సొంగ మరియదాసు వెంకటేశ్వరరావు,ఎలగాడి రాము తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు అవినీతి జబ్బు..!

**ఆలూరు మార్చి 05 సూర్య న్యూస్ :** శ్రీ శక్తి సేవ కేంద్రం (వెలుగు ) ఆలూరు మండల కేంద్రం ఉద్యోగులు మహిళా పొదుపు సంఘాల సభ్యులకు బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలంటే గ్రూపు



తీర్మానం ఉండాలి దాన్ని సాకుగా చేసుకొని వెలుగు సిబ్బంది ఒక్కో గ్రూపు అమాయక మహిళా సభ్యుల వద్ద వి వి కే లు 1000 రూపాయలు నుండి 2000 రూపాయల వరకు వసూళ్లు చేస్తున్నారు. ఆలా మండలంలో ఎన్ని మహిళ సంఘాల గ్రూపు లు ఉన్నాయి ఇలా ఎన్ని లక్షల రూపాయలు వసుళ్ళ చేసున్నారు దీనిపై జిల్లా అధికారులు ఆలూరు వెలుగు కార్యాలయం సిబ్బంది పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రూపు సంఘాల మహిళా లు కోరుచున్నారు.

**డబ్బులు ఇవ్వాల్సిందే : ఏపీఎం ఆంజనేయులు...** మేము మహిళా సంఘాల గ్రూపులకు బ్యాంకు ద్వారా ఋణం ఇప్పించాలంటే బుక్ కిపర్ కు డబ్బులు ఇవ్వాల్సిందే. విలేకరుల పై చిందులేసిన వెలుగు సిబ్బంది ఏమిరాసుకుంటారో రాసుకోండి మేమైతే పొదుపు గ్రూపు సభ్యుల దగ్గర డబ్బులు తీసుకొంటాం డబ్బులు తీసుకునే విషయం పై అధికారులకు తెలుసు విలేకరులు మామీద వార్త లు రాస్తే కోర్టులో కేసులు వేస్తాం..

## బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను ప్రారంభించిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**సమత సైనిక్ దళ్ స్టేట్ ప్రెసిడెంట్ జన్మదిన వేడుకలకు హాజరు**






**విజయవాడ మార్చి 05 సూర్య న్యూస్** సమత సైనిక్ దళ్ స్టేట్ ప్రెసిడెంట్, హై కోర్టు న్యాయవాది పాలేటి ఉమా మహేశ్వరరావు (పింకీ) జన్మదిన వేడుకల్లో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళ వారం లోటస్ ల్యాండ్ మార్క్ లో పాలేటి ఉమా మహేశ్వరరావు నివాసం వద్ద జరిగిన జన్మదిన వేడుకలకు హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ కు పాలేటి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం పాలేటి ఉమా మహేశ్వరరావు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రారంభించారు. రక్తదానం చేసిన దాతలను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందించి పండ్లు పంపిణీ చేశారు.

## ప్రతిది మంత్రి సత్యకుమార్ యాదవ్ పై
# అసత్య ప్రచారాలు తగదు

**వాస్తవాలు తెలుసు కొని మాట్లాడండి**

**సిపిఐ నాయకులు రామకృష్ణ పై మండిపడ్డ - శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.యం శేఖర్**

**శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్** ధర్మవరం నియోజకవర్గం వర్గం ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ ఎన్నికల ముందు బీజేపీ లో చేరారు.మంత్రి సత్యకుమార్ యాదవ్,విజయం కోసం పని చేసారు.ఆయన లా పార్టీ లో చేరి మంత్రి విజయానికి కృషి చేసిన వాళ్ళు చాలా మంది ఉన్నారు. ఈ రోజు మంత్రి కారులో,మంత్రి వెంట తిరిగినంత మాత్రాన ఆయన వ్యవహారాలకు మంత్రి కి ఏమీటి సంబంధం అని ప్రశ్నిస్తున్నాము. మంత్రి నియోజక వర్గానికి వస్తే ఆయన తో కలవటానికి , అలాగే వందలాది మంది



ఆయన వెంట ఫాలో అవుతూవుంటారు.కొందరు ఆయన వాహనం లో ఎక్కి కూర్చుంటూ వుంటారు ఎవరు వెంట వచ్చినా అందరినీ ఆప్యాయంగా పలకరించి,ఎవరు వెంట వస్తున్నా అందరితో కలిసి వెళ్ళటం ఆయనకు మొదట నుండి అలవాటు అంత మాత్రాన ప్రతి ది ఇలా మంత్రి ని చేర్చి మాట్లాడటం చాలా తప్పు. ఇప్పటికే చాలా మార్లు ఈ విషయం గా జిల్లా బీజేపీ కాని,అలాగే మంత్రి గారు కూడా ఖండించటం జరిగింది. ఆదినారాయణ ది అన్యాయమని తెలితే పార్టీ వైపు నుండి తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం,ఎవరె-వరో చేసే పనులన్నింటికి మంత్రి కి ఆపాదించడం మంచిది కాదు.ఆదినారాయణది తప్పని తెలిస్తే అధికారులు తీసుకునే ఏ చర్యకు పార్టీ కానీ , మంత్రి కానీ మద్దతు ఇవ్వటం ఉండదు అని తెలుపుతున్నాము.ఇప్పటికైనా ఎవరైనా , ఏ పార్టీ వారైనా విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి అని తెలియచేస్తున్నాము.మీరు జాతీయ పార్టీ నాయకులు మంత్రి సత్యకుమార్ యాదవ్, గురించి మీకు తెలియదా,అయినా స్వయంగా ఆయనే పత్రికా ప్రకటన ద్వారా ఖండించినా ఇంకా ఆయన పేరు పెట్టి మాట్లాడటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాము.పేదలకు అన్యాయం జరిగితే ఎంత వరకు అయినా పోరాడే మనస్తత్వం కలిగిన వ్యక్తి , పేదల పక్షాన నిలబడే వ్యక్తి మంత్రి సత్యకుమార్ యాదవ్,మరొక్కసారి చెబుతున్నాము ఇందులో మంత్రి కి కానీ పార్టీ కు గాని ఎటువంటి సంబంధం లేదు.అది ఆయన వ్యక్తిగత విషయం ఇందులో ఎవరు జోక్యం చేసుకోరు, ఉండదు అని తెలియచేస్తున్నాము.దయచేసి ఇకనుంచి ఇటువంటి వ్యాఖ్యలు,విమర్శలు చేయడం మానుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా బీజేపీ పార్టీ తరపున హెచ్చరిస్తున్నామని, జిల్లా బీజేపీ అధ్యక్షులు జి.ఎం శేఖర్,ఇది పడ్డారు.

## పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే...
# విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

## కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలను చేరవచ్చు:ఎం ఈ ఓ బాలు నాయక్

**మిర్యాలగూడ మార్చి 05 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారు గడ్డ నందు జనయేత్రి ఫౌండేషన్ సౌజన్యంతో ఫౌండేషన్ సభ్యురాలు ఫేరోజా పుట్టినరోజు పురస్కరించుకొని మార్చి 21వ తేదీనుండి జరగనున్న పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమం లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ అధ్యక్షతన ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ విద్య ఈ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనం.విద్య ద్వారా మాత్రమే అన్ని రకాల కలలను సాకారం చేసుకోవచ్చుఅని ప్రతివిద్యార్థి కష్టపడిచదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మంచి శిక్షణపూర్తిచేసిన ఉపాధ్యాయ బృందం అందుబాటులో ఉంటుందని వారి సలహాలు సూచనలతో పరీక్షలను విజయవంతంగా రాసి మంచి గ్రేడు సంపాదించి జీవితంలో ఉన్నతశిఖరాల వైపు పయనించాల న్నారు. ఈ సందర్భంగా జనయేత్రి ఫౌండేషన్ సేవలను కొనియాడారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సహాయ పడడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్




వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయపడడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు .పేదరికం ఉన్నత విద్యకు అడ్డు కావద్దుఅన్నారు. పేద విద్యార్థుల చదువుకు తనసహాయం ఎల్లప్పుడూ ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు మిర్యాలగూడలోని అనుమల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బాలాజీ నాయక్,¬ కైరలీ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ అహ్మద్, జనయేత్రి ఫౌండేషన్ సేవలను కొనియాడారు. పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఫౌండేషన్




అధ్యక్షులు అహ్మద్ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ ,తృతీయ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు 5000 నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తామని విద్యార్థులు మంచి గ్రేడు సాధించాలని అభిలాషించారు.ఈకార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రాంసింగ్ ,ఎల్లమ్మ,రజని,లక్ష్మి శ్రీనివాసు సైదిరెడ్డి వెంకటయ్య,విద్యార్థులు, జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు యాదగిరి,అమీర్ అలీ, షాహిర్, రఫీ, సీతారాం, హనుమంతు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 06 మార్చి, 2025

# బెల్ట్ షాప్ పెడితే బెల్ట్ తీస్తా ముఖ్యమంత్రి..!

**గ్రామాల్లో వెలసిన బెల్ట్ షాపులు..?**

**బెల్ట్ తీసేది ఎప్పుడు..మామూలు మత్తులో అధికారులు**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్ :** ఎక్సైజ్ శాఖ అధికారులు షాపు నుంచి నెలకు 25 వేలు మామూళ్ల ఏ అధికారి వచ్చి నన్ను ఆపేది ఇది సిండికేట్ వ్యాపారం పుష్ప




సవాళ్లు మద్యం దుకాణాల వద్ద వాటర్ బాటిల్, వాటర్ ప్యాకెట్లు, సిట్టింగ్ నడిపించే అధికారం పుష్ప రూలా సిండికేట్ పుష్ప వ్యవస్థలో ఏది చేస్తే అది నడుస్తుందా. అధికారులు నిద్రా మత్త లేక డబ్బు మత్త,సిండికేట్ అనీ ప్రశ్నిస్తే విలేకరులు పై దాడి మేము సిద్దం పుష్ప రూలా, ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, వీరులపాడు మండలాల లో పల్లెల్లో బెల్ట్ షాపులు దందా జోరుగాసాగుతుంది,పల్లెల్లో మారుమూల గ్రామాల్లో మత్తులో జోగుతున్నాయి.ప్రతి గ్రామాల్లో పుట్టగొడుగుల బెల్ట్ దుకాణాలు వెలుస్తున్నాయి నిబంధనలకు నిరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు.ప్రభుత్వ షాపుల నుంచే వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు బెల్ట్ దుకాణాలకు తరలుతున్నట్లు నిఘవర్గాలు పేర్కొంటున్నాయి.నాటుసారా మానవేసిన వారికి ప్రభుత్వం స్వయం ఉపాధి మార్గాలతో జీవనోపాధి కల్పిస్తుంటే మరోవైపు బెల్ట్ షాపులు పల్లెల ప్రజలను,మత్తులో ముంచెత్తుతున్నాయి.ఒక్కో గ్రామంలో రెండు నుంచి నాలుగు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి చిన్న గ్రామంలో రెండు నుంచి నాలుగు దుకాణాలు పెద్ద గ్రామాల్లో నాలుగు నుంచి ఆరు వరకు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి.పచ్చని సంసారాల సారాలలో లో చిచ్చు.మద్యం పచ్చని సంసారంలో చిచ్చు పెడుతున్నాయి.దీంతో పొద్దంతా పనిచేసే సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చిస్తూ కుటుంబాలకు వీధిన పడేస్తున్నారు

**పేరుకే కిరాణం అమ్మేదేమో మద్యం:-** అనేకమంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు సొంత ఇళ్ళలో పెద్ద ఫ్రిజ్లు పెటుట్కొని మరీ విక్రయిస్తున్నారు.వైన్ షాపులు యజమా నులు ఆటోల ద్వారా మధ్యాహ్న ఊరురా సరఫరాచేస్తున్నారు.మద్యం అధికంగా విక్రయిం చడానికి ప్రభుత్వ ఎక్సైజ్ అధికారుల ద్వారా మద్యం వ్యాపారులపై ఒత్తిడి తీసుకురావడంతో మద్యం వ్యాపారులు ఎక్కువ ధరలకు గురువుల బెల్ట్ షాపులు పెట్టి అమ్ముతున్నారన్న విమర్శలు ఎక్కువగా ఉన్నాయి.

**పనికి వెళ్లకుండా తాగుతున్నారు:-** గ్రామాల్లో పనికి వెళ్లకుండా పట్టపగలే ఊళ్లో బెల్ట్ షాపులు ఏర్పాటు కావడంతో చాలామంది పనికి వెళ్లకుండా పట్టపగలే తాగుతున్నారు. దీంతో ఎన్నో కుటుంబాలు గొడవలు జరుగుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు పత్త లేకుండా పోయారు దీంతో పరిస్థితి దారుణంగా మారింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బిటీపీ భూసేకరణకు కేటాయింపులు పెంచండి

**అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి**

**రాయదుర్గం మార్చి 05 సూర్య న్యూస్** హంద్రీ- నీవా పథకానికి చేసిన బడ్జెట్ కేటాయింపుల్లో భూ సేకరణకు నిదులు పెంచాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే



కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. బుధవారం నాటి అసెంబ్లీ సమావేశంలో హంద్రీ నీవాపై ఆయన అనుబంధ ప్రశ్నలో మాట్లాడుతూ, జీడిపల్లి - బిటీపీ ప్రాజెక్టు పనులు వేగవంతమయ్యేలా బడ్జెట్లో సవరణలు చేయాలని కోరారు. హంద్రీ నీవా పనులకు బడ్జెట్లో రూ.2300 కోట్ల కేటాయింపులతో ప్రాజెక్టు భవిష్యత్తు పై ప్రజల్లో విశ్వాసం కలిగినట్లు అయిందన్నారు. హెచ్.ఎన్.ఎస్.ఎస్. మొదటి దశలో అంతర్భాగంగా చేపడుతున్న జీడిపల్లి - భైరవాణితిప్ప ప్రాజెక్టు భూ సేకరణకు రూ.60 కోట్లు కేటాయింపు సరిపోదని అభిప్రాయపడ్డారు. బడ్జెట్లో భూసేకరణకు కేటాయింపులు పెంచుతూ బడ్జెట్ పునర్విభజన చేయాలని కోరారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సంబంధిత మంత్రికి కాలవ విజ్ఞప్తి చేశారు. జీడిపల్లి - భైరవాణితిప్ప, జీడిపల్లి - పేరూరు ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో ఈ ఏడాదిలోనే పూర్తి చేయటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. 2019 ఎన్నికల ముందు హంద్రీనీవా ప్రాజెక్టును మరింత విస్తరిస్తానన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రజలను నిలువునా వంచించారన్నారు. ఐదేళ్ల వైసిపీ పాలనలో కనీసం గంపెడు మట్టి కూడా ఎత్తలేదని ధ్వజమెత్తారు. కేవలం రాజకీయాలకు మాత్రమే ఈ ప్రాజెక్టును వైకాపా ఉపయోగించుకొంటోందని ఆరోపించారు. తరతరాల కరువుకు శాశ్విత చిరునామాగా చెప్పుకునే రాయలసీమకు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీఆర్ ఇచ్చిన గొప్ప వరంగా హంద్రీనీవా ప్రాజెక్టును అభివర్ణించారు. సీమ సాగునీటి రంగానికి వెన్నెముకగా చెప్పుకునే ఈ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తిచేసి అన్ని చెరువులు నింపాలని కోరారు. అప్పుడే సీమ శాశ్విత కరువు నివారణ సాధ్యమన్నారు. ముఖ్యంగా రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం పూర్తి స్థాయిలో నెరవేరుతుందన్నారు.

## దేశ కుటుంబ భవిష్యత్తుకు మహిళలు

# పునాది వంటి వారు: ఎస్సై రంగారావు

**వేంపల్లి మార్చి 05సూర్య న్యూస్:** స్థానిక పట్టణ వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో రాబోయే అంతర్జాతీయ మహిళా






దినోత్సవం సందర్భంగా పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రంగారావు మాట్లాడుతూ మహిళలు వివిధ సామాజిక, రాజకీయ మరియు సాంస్కృతిక రంగాలలో సాధించిన విజయాల గురించి విద్యార్థినీలకు వివరించి. రాబోయే తరాలకు అందరికీ ఆదర్శవంతమైన మహిళగా జీవించాలని , దేశ పురోభివృద్ధికి పాటుపడాలని. అదేవిధంగా నేటి సమాజంలో ఎదుర్కొంటున్నటువంటి అతి పెద్ద సమస్య సైబర్ నేరాల వల్ల ఆర్థికంగా నష్టపోవటమే కాకుండా ప్రాణాలను సైతం వదులుకునే పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కావున ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోను ను ఉపయోగించడంలో జాగ్రత్తలు పాటించి సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల యొక్క ఆవశ్యకతను పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో ప్రతిభ చూపిన వారికి ప్రధమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులను మహిళా దినోత్సవం నాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మి దేవి, ఉమెన్ ఎంపవర్మెంట్ మెంబర్ డాక్టర్ మల్లేశ్వరమ్మ, లైబ్రేరియన్ మాధవరావు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు

# ప్రత్యేక పారిశుద్ధ్య పనులు ప్రారంభం

**హొళగుంద మార్చి 05 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సినిమా రోడ్డు వద్ద గల కాలనీలలో పంచాయతీ సర్పంచ్







చలువాది రంగమ్మ మరియు తనయుడు చలవాది పంపాపతి, ఉప సర్పంచ్ మీనాక్షమ్మ, మరియు వార్డు మెంబర్ల సహాయంతో ప్రత్యేక పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ స్థానిక సినిమా రోడ్డు ప్రధాన రహదారి మరియు ఇతర కాలనీలలో కూడా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా డ్రైనేజీలు శుభ్రం చేస్తూ,చెత్తా చదారాన్ని సైతం శుభ్రం చేస్తూ, కాలనీలలో మురికి లేకుండా పారిశుద్ధ పనులను చేపట్టామని అన్నారు. అలాగే ప్రజలు తమ ఇంటి పరిసరాలను సైతం శుభ్రపరుచుకొని డ్రైనేజీలలో ప్లాస్టిక్ బాటిల్లను పడవేయకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్లాస్టిక్ ఇతర సామాగ్రి చెత్తాచెదారంలో వేయకుండా తమ ఇంటి వద్దకు వచ్చే చెత్త బండ్లకు చెత్తను ఇచ్చి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని కోరారు. చెత్త బండ్లకు ప్రజలు వేసే చెత్తాచెదారాన్ని తిరిగి దానిని కాంపోస్టు ఎరువుగా తయారు చేయటానికి వీలుంటుందని అందుకే ప్రతి ఒక్కరూ చెత్తను విచ్చలవిడిగా పార వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకొని తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే దోమల వ్యాప్తిని అరికట్టటానికి సైతం ఫాగింగ్ ను చేసి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బజారా...

# దోపిడి బజారా..!

**పేరు కే రైతు బజార్ఇక్కడ ధరలు నిర్ణయించేది అధికారులు కాదు..!**

**రైతు బజార్లో వ్యాపారులు..బోర్డు ఒకరేట్ ఉంటుంది..?**

**స్టాల్స్ వద్ద రేటు కనపడదు..కిలోకు పదుల సంఖ్యలో వ్యత్యాసం.!**

**వ్యాపారులు చెప్పిన రేటుకే వినియోగదారులు కొనుగోలు చేయాలి**

**లేదంటే కూరగాయలు ఇవ్వం ఇది రైతు బజార్లో జరుగుతున్న దందా**

**మామూళ్ల మత్తులో జోగుతున్న అధికారులు ,కింది సిబ్బంది**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్ :** జిల్లా లోని కంచికచర్ల రైతు బజారులో జరుగుతున్న తంతు ఇది అధికారులకు తెలిసే జరుగుతున్న పట్టించుకోవడంలేదని



వాపోతున్న వినియోగదారులు బాహాటంగానే పేర్కొంటున్న వైనం,ఇంత జరుగుతున్న అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలు ఏర్పడుతున్నాయి,ఇది ఎక్కడో కాదు కంచికచర్ల చర్ల పట్టణంలోని రైతు బజార్లో జరుగుతున్న యదార్థ సంఘటనలు,కంచికచర్ల పట్టణంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన రైతు బజారులో వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్న వ్యాపారులు పేరు కే రైతు బజార్ అక్కడ జరిగే దందా చూసి విస్తు పోతున్న వినియోగదారులు రైతు బజార్లో అధికారులు నిర్ణయించిన ధరకే వ్యాపారస్తులు వినియోగదారులకు కాయగూరలు అమ్మాలి దానికి విరుద్ధంగా వ్యాపారులు చెప్పిన ధరకే అధికారులు ధరలను నిర్ణయిస్తున్నారని ఇక్కడ ప్రభుత్వ అధికారులు ఎందుకు ఉన్నారని వినియోగదారులు నిలదీస్తున్నారు ,మార్కెటింగ్ శాఖ అధికారులు పర్యవేక్షణలో ఉండాల్సిన రైతు బజారు పూర్తిగా వ్యాపారులు చేతుల్లోకి వెళ్లిపోవడంతో వీరికి కాసుల వర్షం కురుస్తోంది వినియోగదారులకు మాత్రం కుచ్చుటోపి పడుతుంది.కంచికచర్ల, వీరు లపాడు మండలాల నుంచి పెద్ద ఎత్తున వినియోగదారులు కాయగూరలు కొనుగోలు చేసేందుకు వస్తూ ఉంటారు ధరల పట్టిక ప్రకారం కూరగాయలు ఇవ్వాలని వ్యాపారులను అడిగినప్పటికీ అందుకు విరుద్ధంగా వారు చెప్పిన రేటుకే కొనుగోలు చేయాలి లేదంటే ఏ అధికారికైన చెప్పుకోండి మాకు ఏమి కాదంటూ వినియోగదారులను బెదిరిస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు ,అధికారుల పర్యవేక్షణలో ఉండాల్సిన రైతు బజారు ఎందుకు ఈ దుస్థితి వచ్చిందో అర్థం కాక వినియోగదారులు అధికారులు తీరుపై గుసగుసలాడుకుంటున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు బజార్లో ఈ దందాను అడ్డుకట్ట వేయాలని వినియోగదారులకు నాణ్యమైన ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కూరగాయలు అమ్మే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు వేడుకుంటున్నారు.

## మైనర్లకు వాహనాలు అందిస్తే...

# తల్లిదండ్రులదే బాధ్యత

**ట్రాఫిక్ ఎస్ఐ నరేష్**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్ :** మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులే బాధ్యత వహించాలని నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ అన్నారు బుధవారం స్థానిక మధిర రోడ్డులో



ఇంటర్ విద్యార్థులు రాష్ డ్రైవింగ్ చేస్తూ త్రిబుల్ డ్రైవ్ ఏ కాకుండా నలుగురిని ఎక్కించుకొని ఒకే బైక్ పై రావడానికి గమనించిన ఆయన వెంటనే వారిని నిలువరించి వారికి పలు సూచనలు చేశారు పలువురికి జరిమానాలు విధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు నడిపిన, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన,ర్యాష్ డ్రైవింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని సూచించారు మైనర్లకు వాహనాలు అందించే తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ కు రావాల్సి ఉంటుందని ప్రతిరోజు పరిశీలన చేస్తానని అన్నారు కాలేజీలు నందిగామ పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో గస్తీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఎవరైనా రూల్స్ అధికమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు

# అందరూ సమిష్టిగా కృషి చేయాలి



**మణుగూరు మార్చి 05 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అమలు చేసేందుకు అధికారులు, సిబ్బంది కలిసి సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. నాగలక్ష్మి సూచించారు. బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి, సిబ్బంది హాజరు పట్టిక పరిశీలించి, మండల అభివృద్ధి కార్యాలయం ద్వారా అమలవుతున్న వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అభివృద్ధికి సంబంధించి అనేక అంశాలపై సమీక్ష నిర్వహించి, సంక్షేమ పథకాలు అమలు చేయుటకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, పంచాయితీ రాజ్ ఏఈ రామారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ రాయదుర్గం నియోజకవర్గం...

# మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి నాగార్జున**

**రాయదుర్గం మార్చ్ 05 సూర్య న్యూస్** నియోజకవర్గం శాఖ సభలుముగించుకోవడం జరిగింది అదేవిధంగా మండల మహాసభలు 10/3/2025 నుండి ప్రారంభం 8/4/2025 తారీకున జరుగు సిపిఐ తాలూక మహాసభలు జయప్రదం చేయాలనీ పిలుపు నివ్వడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకు అనేక ప్రజా సమస్యల విషయంలో కార్మికుల సమస్యల విషయంలో రైతాంగ సమస్యల విషయంలో విద్యార్థి సమస్యల పట్ల నిరుద్యోగ సమస్యల ఉద్యమించడం మహిళా పోరాటాలకు నాంది పలుకుతు ఇలా అనేక రకాలుగా సిపిఐ పోరాటం చేస్తూనే ఉంది ముఖ్యంగా గడిచిన మూడు నెలల నుండి ఇల్లులేని నిరుపేదలకు స్థలాలు కేటాయించి అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని అదేవిధంగా రాయదుర్గం నియోజకవర్గం లో బొమ్మనహల్ మండలంలో నేమకల్లు గ్రామ రైతులు పరిశ్రమల వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఐ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం కూడా చేయడం జరిగింది పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యంతో రైతు పెట్టిన పంటలు పూర్తిగా దెబ్బతినందువలన వారికి నష్టపరిహారంగా గతంలో ఇచ్చే ఇటువంటి 1800.2000 కాకుండా అదనంగా ఇవ్వాలని చెప్పి ప్రభుత్వ ఎమ్మార్వో




కార్యాలయం విధంగా పొల్యూషన్ కార్యాలయ అధికారుల దగ్గర అదేవిధంగా ఆర్డీవో కార్యాలయం దగ్గర కలెక్టర్ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున రైతులతో వెళ్లి ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం కూడా జరిగింది. ఇల్లు ఇంటి స్థలాల విషయంలో అన్ని మండలాల్లో కూడా సచివాలయాలు ఎమ్మార్వో కార్యాలయాలు వద్ద పెద్ద ఎత్తున ఇంటి స్థలాలు ఇచ్చి గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇవ్వాలని అదేవిధంగా గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి లబ్ధిదారులతో వెళ్లి డిమాండ్ చేయడం జరిగింది అదేవిధంగా విద్యుత్ విషయంలో కూడా స్మార్ట్ మీటర్లు బిగించకూడదని అదేవిధంగా వ్యవసాయ పంసెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని రద్దు చేయాలని కూడా ఆందోళనకార్యక్రమం చేయడం జరిగింది భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కష్టజీవుల రాజ్యం కోసం నిరంతర పోరాటం చేస్తూనే ఉంటుంది విద్యార్థి యువజన సంఘాలతో పాటు మహిళా సంఘాల బలోపేతంపై రైతు సంఘాలు వ్యవసాయ కూలీ సంఘాలతో పాటు కార్మిక సంఘాలతో ఏకమై పెద్ద ఎత్తున రాయదుర్గం నియోజకవర్గం మహాసభలు జయప్రదం చేయడానికి ముందుకు వెళ్లడం జరుగుతుంది ఈ మహాసభలకు మేధావులు కవులు రాజకీయ సామాజికవేత్తలు కమ్యూనిస్టు పార్టీ సానుభూతిపరులు సిపిఐ పార్టీ మహాసభలకై సహకరించి జయప్రదం చేయడానికి తోడ్పడాలని కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ అనంతపురం జిల్లా కోశాధికారి ఆంజనేయులు సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నర్సింహులు ఏఐవైఎఫ్ తాలూక అధ్యక్షులు కుమార్ నాయకులు, తేజ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# సోమా రామసుబ్బారెడ్డి నేత్రదానం

**పులివెందుల మార్చి 05సూర్య న్యూస్** పట్టణం లో ముద్దనూరు రోడ్ లోని సోమా రామసుబ్బారెడ్డి (79 సంవత్సరాలు) బుధవారం మరణించడం తో ఆయన భార్య



సరోజినీ దేవి, కుమారులు భాస్కర్ రెడ్డి, బాబు రెడ్డి,కోడళ్ళు విజయ, లీలావతి, తమ్ముళ్లు ప్రతాప్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, బీవీ కృష్ణారెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని లేదా బంధువులు, సన్నిహితులు మరణించిన, మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం 98667 27534 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృత దేహం నుండి సేకరించిన కార్నియా లను చూపు కోల్పోయి అంధత్వం తో బాధ పడుతున్న అంధుల కు చూపు ఇచ్చి అంధ రహిత సమాజ నిర్మాణం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు అవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు కృతజ్ఞత అభినందనలు తెలిపారు

# న్యాయవాదులు అంకితభావంతో పనిచేయాలి

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి**

**పత్తికొండ మార్చి 05సూర్య న్యూస్ :** న్యాయవాద వృత్తిలోకి వచ్చే జూనియర్ న్యాయవాదులు అంకితభావంతో కృషి చేస్తే వృత్తిపరంగా రాణిస్తారని బార్ అసోసియేషన్



అధ్యక్షుడు రంగస్వామి, సీనియర్ న్యాయవాదులు సత్యనారాయణ, తుగ్గలి శ్రీనివాసరెడ్డి,నాగేష్, రమేష్ బాబు, మల్లికార్జున, కృష్ణయ్య సూచించారు. శుక్రవారం పత్తికొండ మండలము పుచ్చకాయలమాడ గ్రామానికి చెందిన జగ్గలి రంజిత్ కుమార్ అనే యువ న్యాయవాది పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.రంగస్వామి మరియు సీనియర్ న్యాయవాదుల సమక్షంలో బార్ అసోసియేషన్ లో నూతన సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదులు రెగ్యులర్ గా కోర్టు కు హాజరై , కేసుల పట్ల విషయ పరిజ్ఞానం పెంపొందించుకుని కక్షిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. న్యాయ వాదులు నిత్య విద్యార్థులుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నరసింహయ్య, మహేష్ , మధుబాబు, సుధాకృష్ణ, భాస్కర్, రాజశేఖర్, వాసు , అరుణ్ కుమార్, జగ్గలి రవికుమార్, తలారి రవికుమార్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**యువత పాత్ర ముఖ్యమైంది: ఎక్సైజ్ శాఖ సీఐ చెన్నారెడ్డి**

**వేంపల్లె మార్చి 05సూర్య న్యూస్** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దామని పులివెందుల ఎక్సైజ్ శాఖ సీఐ చెన్నారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ




కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఉపయోగించడం చట్ట రీత్యా నేరమని, వీటిక అలవాటుపడి తమ భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు. అలాగే దీని వల్ల శరీరంలో కలిగే దుష్ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. వీటిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచీకరణలో భాగంగా యువత ఎదుర్కొంటున్న సవాళ్లలో మాదక ద్రవ్యాలు ఒకటని, నివారించేందుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లేశ్వరమ్మ, శ్రీకాంత్ రెడ్డి, విధ్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్డిటి ఆధ్వర్యంలో ఘనంగా...

# మహిళా దినోత్సవ వేడుకలు

**పామిడి మార్చి 05 సూర్యన్యూష్** పట్టణంలోని స్థానిక పిఎండి కాలనీ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను బుధవారం ఆర్డిటి పామిడి ఏరియా టీమ్






లీడర్ సావిత్రి ఆదేశాలతో సి ఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీ ఓ వరలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వలంబము అవలంభించి ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు తన కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందని సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల కొన్నిచోట్ల గౌరవం దక్కలేదని అందుకే మహిళలు అన్ని రంగాలలో రాణించినప్పుడే మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్రం ఉంటుందని అన్నారు. కాలనీలోని మహిళలంతా ఉదయం నుంచి ఆర్డిటి పాఠశాల వద్దకు చేరుకొని ఆట,పాటలతో, పండుగల అక్కడే విందు ఏర్పాటు చేసుకొని అందరూ కలిసి భోజనం చేసి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో సి బి టి లు నాగ శేఖర్, ప్రియాంక, పాఠశాల కమిటీ మెంబర్లు, కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 11 నెలల బాబుకి బి పాజిటివ్ రక్తదానం చేసిన సుందర్

**రక్తదానం చేయండి జీవితాన్ని బహుమతిగా ఇవ్వండి**

**గుంతకల్లు మార్చి 05 సూర్య న్యూస్ :** పట్టణములోని సాయి కృష్ణ హాస్పిటల్ నందు 11 నెలల బాబుకి బి పాజిటివ్ రక్తం అవసర%శీ% కాగా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ముఖ్య




సభ్యుడు సునీల్ నీ సంప్రదించగా రక్తదాత గుంతకల్లు మోదీనాబాద్ కు చెందిన బి పాజిటివ్ సుందర్ కి సమాచారం ఇవ్వగా అతను ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి ఎండని కూడా లెక్క చేయకుండా రక్తదానం చేశాడు. సుందర్ కి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు బాగుండాలని మనసు పూర్తిగా మా లెజెండ్ టీంతరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సుందర్ ఆరవ సారి రక్తదానం చేశాడు. ఈ రక్తదాన కార్యక్రమం లో రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓ పిచ్చుకమ్మా..! ఏదీ నీ చిరునామా..!

**సోమందేపల్లి మార్చి 05 సూర్య న్యూస్** అరమరకి ఉన్న అద్దం ముందు వాలి.. చిన్ని గుండ్రటి తలను అటూఇటూ చిత్రంగా తిప్పుతూ.. దాని ప్రతిబింబాన్ని చూసి ముక్కుతో టకటకమని పొడుస్తూ హొయలొలికించే ఆ చిరు పక్షులు ఏవీ..! ఉదయాన్నే వరండా చూరుకు వేలాడదీసిన జొన్న పొత్తులు, వరి కంకులపై కువకువలతో అలరించే గిజిగాడు ఏమయ్యాడు..! చేటలో బియ్యం చెరిగి అమ్మ ఏరిపడేసిన వడ్లగింజలను ఏరుకుని తినేందుకు బుడిబుడి గెంతులతో..కిచకిచలాడుతూ పలకరించే పిడికెడంత పిచ్చుకలేమైపోయాయి..!అవును కదూ! అవి కనిపించక.. మనం ఆలకించక దశాబ్దకాలం దాటిపోయింది. పూరిళ్లు, పాడి పంటలతో విలసిల్లిన కాలంలో పిచ్చుకలు కూడా మనిషితో మనుగడ సాగించేవి. జనావాసాల మధ్య నివశించే ఈ పిచ్చుకలిప్పుడు కనుమరుగైపోతున్నాయి.. అంతరించిపోతున్న పక్షుల జాబితాలో చేరిపోయాయి. వీటిని కాపాడుకునే క్రమంలో ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రపంచ దేశాలు నిర్ణయించాయి. అందుకుగాను ప్రతి సంవత్సరం మార్చి 20న జరిగే పిచ్చుకల దినోత్సవం..

**సందర్భంగా ఈ ప్రత్యేక కథనం:–** మన చేతిలో ఇమిడేంత సైజులో ఉండి.. గోధుమ, బూడిద రంగుల ఈకలతో సర్వసాధారణంగా ఉంటుంది పిచ్చుక. ఇది పాసెరిడే కుటుంబానికి చెందినది. పిచ్చుకల్లో ప్రపంచవ్యాప్తంగా 35 జాతులు ఉన్నాయి. పాసర్ డొమెస్టికస్ శాస్త్రీయనామం గల ఊర పిచ్చుక మనందరికీ సుపరిచితమైనది. ఈ చిన్నిపక్షి సంఘజీవి. పక్షి చిన్నదైనా పరపతి మెండు. పర్యావరణ వ్యవస్థలో దీని పాత్ర కీలకం. అంతేకాదు సాహిత్యం, జానపదాలు, మత గ్రంథాలు, సంస్కృతీ సంప్రదాయాలలో దీనికొక ప్రత్యేకత ఉంది. వివిధ సంస్కృతులలో సరళత, స్వేచ్ఛ, సహజత్వం, స్ఫూర్తి లాంటి భిన్న లక్షణాలను వీటికి క్రోడీకరించి ఆకట్టుకునేలా చూపిస్తారు. అంతేకాదు. రైతుకు మంచి నేస్తాలు ఈ పిచ్చుకలు. పంట పొలాల్లో చిన్నచిన్న పురుగులు, కీటకాలను తిని మొక్కలను చీడపీడల నుంచి కాపాడతాయి.

**గూడెంత కళాత్మకం.. !** పెరటిలో ఉండే వేప, బాదం లాంటి గుబురు చెట్లకు అందమైన వేలాడే పిచ్చుక గూళ్ళు.. దిగుడు బావుల్లో వేలాడే చెట్ల మీద.. పెద్దపెద్ద చెట్ల బొరియల్లో.. పూరిళ్ల చూరుల్లో.. భవనాలు, వంతెనల వంటి కట్టడాల్లోనూ ఈ పిచ్చుకలు గూళ్లు కట్టుకొని జనావాసాలతో మమేకమై జీవిస్తాయి. చిన్నచిన్న పుల్లలు, మెత్తటి పీచు, గడ్డిపరకలు ఎక్కడెక్కడి నుంచో దాని చిన్ని ముక్కుతో తెచ్చి నిర్మించే గూడు ఎంతో చూడముచ్చటగా ఉంటుంది. ఎంతటి ఇంజనీరు, ఆర్కిటెక్చరుకైనా ఆశ్చర్యం కలిగించేంత కళాత్మకంగానూ ఉంటుంది.!

**మనలోనే.. మనతోనే..!** పిచ్చుకలు ఇళ్ల ముంగిట జంటగా లేదా గుంపుగా వాలి, చిన్న అలికిడికే తుర్రుమని ఎగిరిపోతాయి. ఇలాంటి దృశ్యాలు చూడాలేగానీ వర్ణించనలవి కావు. గూడు కట్టడం.. గుడ్లను పొదగడం.. నోటితో ఆహారం





తెచ్చి పిల్లల నోటికి అందించటం.. ఆ పిల్లలు రెక్కలొచ్చి ఎగిరేంత వరకు జాగ్రత్తగా కాపాడటం.. మనకు ఆనందింపజేసే ప్రేమైక దృశ్యాలే. ఇవన్నీ మనసుకు ఎంతో హాయినిస్తాయి. నిశితంగా గమనిస్తే పిల్లల పట్ల చూపే ప్రేమ.. జంటగా నిర్వర్తించే బాధ్యత.. కష్టపడే తత్వం మనమూ తెల్సుకోవాల్సినవిగా ఉంటాయి. ఇళ్ళ దగ్గర అందమైన గూళ్ళు కట్టుకుని జీవిస్తాయి. ఈ గిజిగాడి కిచకిచలు ఇంటిల్లిపాదికీ వినసొంపుగా ఉంటాయి. వాటి కిలకిల రావాలే మనకు మేలుకొలుపు అయ్యేది కొద్దికాలం క్రితం వరకూపిచ్చుకలు పర్యావరణ హితాలు..అంత చిన్ని పక్షులు పర్యావరణానికి ఎలా ఉపయోగపడతాయని మనకు అనిపించవచ్చు. పిట్ట కొంచెం కూత ఘనం అనేది పిచ్చుకల విషయంలో వాస్తవం ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థకు ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. పళ్ళలోని విత్తనాలు తిని వేరే ప్రదేశాల్లో విసర్జించటం.. తద్వారా కొత్త ప్రాంతాల్లో కొత్త మొక్కలు వ్యాప్తి చెందటంలాంటి పర్యావరణ హితానికి తోడ్పడతాయి. పుష్పాల ఫలదీకరణ, పరాగసంపర్కం ప్రక్రియల ద్వారా కొత్త విత్తనాలు ఏర్పడటంలోనూ పిచ్చుకలు పాత్ర వహిస్తాయి. అంతేకాదు పిచ్చుకల విసర్జకాలు భూమికి మంచి ఎరువుగా మారుతుంది. ఖరీదైన, హానికరమైన రసాయన పురుగుమందుల వాడకాన్ని తగ్గించేందుకు రైతులకు ఇలా సహకరిస్తాయి. అంటే రీసైక్లింగ్ చేస్తాయి. పిచ్చుకలు విత్తనాలు, ధాన్యంతో పాటు లార్వాలను ఆహారంగా తీసుకుని, పంట తెగుళ్లను సమర్థవంతంగా నియంత్రిస్తాయి. ఆయా ప్రక్రియల ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడతాయి.

**పర్యావరణ దాడి.:–** మానవ జీవనశైలిలో శరవేగంతో మార్పులు వచ్చాయి. పట్టణీకరణ..కనుమరుగవుతున్న ఖాళీ స్థలాలు.. కాంక్రీటు కీకారణ్యం.. అపార్ట్‌మెంట్ కల్చర్‌లో ఆకాశ హార్మ్యాలు.. గొడ్డలి వేటుకు నేలకొరుగుతున్న చెట్లు.. అంతరిస్తున్న పచ్చదనం..రసాయనాల పళ్ళు, పంటలు..కల్తీ ఆహార ధాన్యాలు.. సాంకేతికాభివృద్ధి రూపంలో వెలసిన సెల్ టవర్లు.. వీటి నుంచి వెలువడే రేడియోధార్మికత.. బుజ్జి పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రాలే అయ్యాయి. పంటలు లేక పిచ్చుకలకు ఆహారం దొరకని పరిస్థితి. ఉన్న ధాన్యపు పంటలు పురుగు మందుల మయం. వీటన్నింటి ప్రభావంతో మెల్లమెల్లగా అందరిలో మెలిగే పిచ్చుక అరుదైన పక్షి జాబితాలో చేరిపోయింది. మనిషి పెంచుకుంటున్న సాంకేతిక పరిజ్ఞానం వీటి మనుగడకు శాపంగా మారింది. సెల్ తరంగాల రేడియేషన్, కాలుష్యం కారణంగా ఇవి ప్రకృతి నుంచి కనుమరుగవుతున్నాయి.

**పునరావృత చర్యలు:–** మనతో కలసి జీవిస్తూ, మనకు ఎలాంటి హానీ చేయని పక్షిని కాపాడుకోవడం మన కర్తవ్యం. పిచ్చుకలు రాగులు, సజ్జలు మొదలైన చిరుధాన్యాలు, దోమలు–కీటకాల లార్వాలను తిని, అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తాయి. పిచ్చుకలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ తక్షణం చేయవలసిన కొన్ని కర్తవ్యాలున్నాయి. పిచ్చుకలకు తిండి గింజలు, నీరు లభ్యమయ్యేలా ఏర్పాట్లు చేయాలి. పంట అధిక దిగుబడికి, దోమల, కీటకాల నివారణకు వాడే రసాయనాల వినియోగం తగ్గించి, సహజ ప్రత్యామ్నాయాలను ఎన్నుకోవాలి. వాహనాలలో అధిక నాణ్యత గల ఇంధనాన్ని ఉపయోగించి, కాలుష్యాన్ని తగ్గించాలి. సెల్‌ఫోన్‌ల వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించేటప్పుడు యాంటీ రేడియేషన్ కవర్‌ని ఉపయోగించాలి. పక్షి, పర్యావరణ ప్రేమికులు, అనేక సంస్థలు ఇప్పటికే కృత్రిమ పిచ్చుక గూళ్ళు తయారుచేసి, పంచిపెట్టటం..చెట్లను నాటటం.. పిచ్చుకలకు నివాసయోగ్యమైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నారు. 2012లో, పిచ్చుకను న్యూఢిల్లీ రాష్ట్రపక్షిగా ప్రకటించింది. పిచ్చుక జాతి రక్షణ నిమిత్తం భారీ ప్రచారం, రక్షణ చర్యలు చేపడుతోంది. ప్రపంచంలోని ప్రతి ప్రాణికి ఒక ప్రాముఖ్యత ఉంటుంది. ఈ ప్రాణుల మధ్య ఒక సుదీర్ఘమైన ఆహారపు గొలుసు ఉంది. ఈ గొలుసు నిర్వహణలో ఎప్పుడైతే హాని మొదలవుతుందో అప్పుడే జీవి మనుగడకు ముప్పు ఏర్పడుతుంది. ఇంత చిన్న పిచ్చుక పర్యావరణాన్ని కాపాడట మేమిటి.. అంతరించిపోతే జీవరాశి మనుగడకు ప్రమాద మేమిటనే సంకోచాలకు ఈ దినోత్సవ అవగాహనతో నివృత్తి చేసుకుందాం. పిచ్చుకను రక్షించి,పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందాం.. ప్రస్తుతం ఉన్న పిచ్చుకలు ఈవిదంగ కోరుకుంటున్నాయి... మాకోసం కొన్ని నీళ్ళు బయట పెట్టండి..ఎండలు ఎక్కువగా ఉన్నాయి... దాహం వేస్తుందని ఎవ్వరినీ అడగలేని మూగ జీవులం...

### మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో

# బీజేపీలోకి చేరికలు

**ధర్మవరంమార్చి 05సూర్య న్యూస్** పోతుల నాగేపల్లికి చెందిన బీసీ నాయకుడు, ప్రముఖ సంఘసేవకుడు తలారి లక్ష్మీనారాయణ, తన అనుచరులతో కలిసి బుధవారం భారతీయ





జనతా పార్టీ బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు కండువా కప్పి, తలారి లక్ష్మీనారాయణను మరియు వారి అనుచర వర్గాన్ని పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో హరీశ్ బాబు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ యొక్క ఆశయాలు, ఆయన దృష్టి మరియు మంత్రి సత్య కుమార్ యాదవ్ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి చర్యలను చూసి లక్ష్మీనారాయణ వారి అనుచర వర్గంతో బీజేపీలో చేరారు. ఆయన మరింత అభివృద్ధి పనులకు తన ప్రియమైన గ్రామం పోతులనాగేపల్లిలో మార్పు తీసుకురావాలని ఉద్దేశించారని అన్నారు. అనంతరం తలారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి, మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి బలమైన నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి చెందుతుంది కావున బీజేపీలో చేరడం నాకు సంతోషంగా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, అంగజాల రాజు, శ్యామ్ రావు, కృష్ణాపురం జమీర్, సాకే ఓబులేష్, కంచపు నారప్ప, డి . చెర్లోపల్లి నారాయణస్వామి, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, బిజెపి మహిళా కార్యకర్తలు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కావలిలో పీటర్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో

# మెగా రక్తదాన శిబిరం

**నేటి నుండి నిరంతరం ఉచిత వైద్యశాల ప్రారంభం**

**యువత, ట్రాన్స్‌జెండర్లు, పాస్టర్ల భారీగా పాల్గొని 250 మంది రక్తదానం**

**ఘనంగా పీటర్ పాల్ మినిస్ట్రీస్ 8వ వార్షికోత్సవం**

**కావలి మార్చి05 సూర్య న్యూస్** పట్టణంలోని వెంగళరావు నగర్‌లో పీటర్ పాల్ మినిస్ట్రీస్ 8వ వార్షికోత్సవం, పీటర్ పాల్ మినిస్ట్రీ కన్వీనర్ దేవరకొండ పీటర్ పాల్ జన్మదినం సందర్భంగా ఏరియా ఆసుపత్రి సహకారంతో 7వ మెగా రక్తదాన, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఉచిత వైద్యశాలను ప్రారంభించారు. ఈ శిబిరానికి యువత, ట్రాన్స్‌జెండర్లు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పీటర్ పాల్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు, దళిత గిరిజన సంఘాల జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ దేవరకొండ సుధీర్ బాబు స్వయంగా పాల్గొని రక్తదానం చేశారు. బుధవారం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ కు నిరుపేదలకు వస్త్ర దానం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దేవరకొండ సుధీర్ బాబు మాట్లాడుతూ పీటర్ పాల్ మినిస్ట్రీ ద్వారా ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ఏడాది రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. నిరుపేదలకు వైద్యం అందించేందుకు ఎల్లవేళలా డాక్టర్ అందుబాటులో ఉండి పీటర్ పాల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఉచిత వైద్యశాలను ప్రారంభించాము అని పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయం అని అన్నారు. దేవుడి కృపా కటాక్షాలతో రానున్న రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ క్యాంప్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయరాణి, పాడేటి థామస్ పీటర్ పాల్ మినిస్ట్రీస్ సభ్యులు రేవరెండ్లు జయ పాల్, ప్రభుదాస్, ఏసుబాబు, కృపా రావ్, ఇమ్మానుయేలు, కలికి రాజేంద్ర, నెల్లూరు క్రిస్టియన్ నాయకులు బర్ల బాస్, ఊరందూరు సురేంద్ర, వై టీ రవి మినిస్ట్రీస్ సభ్యులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకుంది

**బడ్జెట్ కేటాయింపులు చేయడం జరిగింది- టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్**

**పెనుకొండ మార్చి05 సూర్య న్యూస్** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనంత విధంగా బిసి సంక్షేమానికి బడ్జెట్ కేటాయించడం పట్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కి , ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పెనుకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయం లో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు మహిళా అధ్యక్షురాలు రమణమ్మ ఎన్డీఏ కూటమి నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు,వారు మాట్లాడుతూ. 1).సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం అమలకు బడ్జెట్లో 9400 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం మే నుంచి ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుంది. 2)అదేవిధంగా సూపర్ 6 హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం కోసం 947 కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగింది. ఈ పథకం ద్వారా 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రతి విద్యార్థికి 15 వేల రూపాయలు జమఅవుతుంది. 3)2025-26 సంవత్సరంలో డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతుంది. 4)2025-26 ఏడాదికి బీసీ సంక్షేమానికి 47,456 కోట్లు కేటాయించడం జరిగింది. 5)ఆదరణ-3 పథకానికి 2025-26



సంవత్సరానికి 1000 కోట్లు కేటాయించి 90% సబ్సిడీతో వృత్తి పరంగా కేటాయింపులు చేయడం జరిగింది. 6)చేనేత కార్మికుల అభివృద్ధికి 150 కోట్లు కేటాయించడం జరిగింది. 7)నాయి బ్రాహ్మణులు అభివృద్ధికి 150 కోట్లు కేటాయించడం జరిగింది. 8)బీసీ యువత స్వయం ఉపాధి కోసం 897 కోట్లు కేటాయించడం జరిగింది. 9)బీసీ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ల కోసం 3377 కోట్లు కేటాయించడం జరిగింది. 10).మహిళలకు ఈనెల 8వ తారీకు నుంచి మహిళా దినోత్సవం సందర్భంగా ఒక లక్ష మందికి కుట్టు శిక్షణ కేంద్రాల్లో 90 రోజులపాటు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ప్రారంభించి,కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది11)సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం పథకానికి 261 కోట్లు కేటాయించి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం జరుగుతుంది. 12)సూపర్ 6 లో భాగంగా పింఛన్ల పథకానికి 27,018 కోట్లు కేటాయించి ,పింఛన్లనుపెంచిఇవ్వడంజరుగుతుంది. 13)వడ్డెర కులస్తులకు క్వారీల్లో 10 శాతం రిజర్వేషన్లు కేటాయించడం జరిగింది. 14)అదేవిధంగా దేవాలయాల్లో అర్చకులకు, మసీదులలో ఇమామ్ మోజన్లకు గౌరవ వేతనం పెంచి ఇవ్వడం జరుగుతోంది. 15).పేదల కోసం రాష్ట్రంలో 204 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా పెనుకొండలో మన మంత్రి సవితమ్మ,గత 600 రోజుల నుంచి అన్న క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం ,నరేంద్ర,కురబ నంజుండ,జనసేన శ్రీదేవి, చెంద్రాయుడు సోము ,రాజేంద్ర,అంద్రూస్, గోపి, మంజునాథ్, సాయి రమేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్డీపిఐ జాతీయ అధ్యక్షుడు ఫైజీ అరెస్టుకు నిరసన

**మహానంది మార్చి 05 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గాజులపల్లి గ్రామంలో సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు ఫైజీ అరెస్టుకు నిరసన వ్యక్తం




చేశారు. బుధవారం ఎస్డీపిఐ నాయకుల ఆధ్వర్యంలో మెట్ట యందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.వారు మాట్లాడుతూ.. ఢిల్లీలో ఎస్డీపిఐ అధ్య క్షుడుని అకారణంగా, ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడి పోలీసులు అరెస్టు చేయడం దారుణం అని, ఆయను విడుదల చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆరిఫ్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ ఖాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

### శాశ్వత బదిలీ చట్టం-2025లో...

## కొన్ని మార్పులను చేయాలి

**జిల్లా ఆర్థిక కార్యదర్శి ఇట్రెడ్డి రామ్మోహన్ రెడ్డి**

**పత్తికొండ మార్చి 05సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎస్టియు ప్రాంతీయ కార్యాలయంలో ఎస్టియు మండల శాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షతన అత్యవసర మండల కార్యవర్గ



సమావేశం జరిగింది .ఈ సమావేశానికి కర్నూలు జిల్లా ఆర్థిక కార్యదర్శి ఇట్రెడ్డి రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ శాశ్వత బదిలీ చట్టం– 2025 లో కొన్ని మార్పులు చేయవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .బదిలీల ప్రక్రియలో ఏదైనా అన్యాయం జరిగితే న్యాయపోరాటానికి ప్రభుత్వం చే నియమించబడ్డ ప్రత్యేక అధికారి రాతపూర్వక అభ్యంతరం మాత్రమే కోర్టు పరిగణలోకి తీసుకునే విధంగా అందులో చేర్చారు. దీనికి తోడుగా ప్రభుత్వం గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల జిల్లా స్థాయి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు కూడా ఫిర్యాదు చేసే అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా అవివాహిత మహిళలకు వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రత్యేక పాయింట్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి తెలియజేశారు. బదిలీ అనే నిర్వచనం ను పాఠశాల నుండి పాఠశాలకు కాకుండా ఆవాస ప్రాంతం నుండి ఆవాస ప్రాంతం తీసుకుంటే బాగుంటుందని ఆయన సూచించారు. సాధారణ బదిలీ సమయంలో తప్ప తక్కిన ఏ సమయంలోనైనా ఉపాధ్యాయ బదిలీలు ప్రభుత్వం చేపట్ట రాదని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు సీనియర్ నాయకులు నారాయణ, సత్యనారాయణ, చంద్ర శేఖర రెడ్డి, చెన్నకేశవరావు, బీరప్ప, వెంకట్రాముడు, రాఘవేంద్ర, కృష్ణమూర్తి ,ఇక్బాల్ హుస్సేన్,సూరి, ప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి బలరాముడు ,తుగ్గలి మండల ప్రధాన కార్యదర్శి సంజీవయ్య ,మండల ఆర్థిక కార్యదర్శి మారుతి, మండల ఉపాధ్యక్షులు మండ్ల వెంకటేశ్వర్లు, వెంకటేష్ నాయక్ మొదలగువారు పాల్గొన్నారు.

### కాటవరం లో అగ్ని ప్రమాద పొగాకు బాధిత రైతులకు

## పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల

**దగ్ధమైన పొగాకు బ్యారెన్ల ప్రాంతం పరిశీలన**




**తూర్పుగోదావరి /సీతానగరం మార్చి 05 సూర్య న్యూస్:** కాటవరం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో దగ్ధమైన పొగాకు రైతులను పరామర్శించి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అగ్ని ప్రమాద ప్రాంతాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పరిశీలించి బాధిత రైతులను పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయానికి

## శాశ్వత నియామకం ఎప్పుడు

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 05 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా విరాజిల్లుతున్న విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం శాశ్వత ఈవో గత



కొంతకాలంగా లేకపోవడం తో పరిపాలన మీద ప్రభావం చూపిస్తూ ఉంది, గణనీయంగా ఆదాయం వచ్చే ఇలాంటి దేవాలయానికి కూడా శాశ్వత ఈవో ని నియమించకపోవడం దేవాదాయ ధర్మాదాయ శాఖ యొక్క నిర్లక్ష్యానికి పరాకాష్టగా భావించవచ్చు, అలాగే శాశ్వత ఈవో లేకపోవడంతో ఉద్యో గస్తులు కి కూడా సరైన దిశా నిర్దేశం చేసే అవకాశం తక్కువగా ఉంటుంది, భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయంలో కూడా సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవ డంలో జాప్యం జరుగుతుంది.కాబట్టి ప్రభుత్వం దేవాదాయ శాఖ వెంటనే దేవస్థానానికి ఒక మంచి ఐఏఎస్ అధికారిని నియమించాలని భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేదిగా ప్రయత్నించాలని భక్తులు హిందూ సంఘాలు కోరుకుంటున్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి మార్చి 05 సూర్య న్యూస్** మండలంలోని కమలపాడు రోడ్డులో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో వేములపాడులో నివాసం ఉంటున్న పులి గంగన్న భార్య రత్నమ్మ వారి కుమారుడు పులి రాజు 19వ పుట్టినరోజు శుభ సందర్భంగా అగాపే ఆశ్రమంలోని వారికి స్నేహితులతో కలసి అన్నదానం చేశారు.కుట్టి నాగేష్ కార్తీక్ కుళ్లాయప్ప స్నేహితులు పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎర్ర మట్టిని తరలిస్తే చర్యలు తప్పవు

**ఎర్ర మట్టి తవ్వకాలు జరిగిన స్థలాన్ని పరిశీలించిన మైన్స్ అండ్ జియాలజీస్ట్ శాఖ జిల్లా సహాయ అధికారి రాజశేఖర్**



**ఆలూరు (రూరల్) మార్చి 05 సూర్య న్యూస్:** ఎర్ర మట్టిని అక్రమంగా తరలిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా మైన్స్ అండ్ జియాలజిస్ట్ శాఖ సహాయాధికారి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆలూరు మండలంలోని హత్తి బెళగల్ గ్రామ సమీపాన ఉన్న కృష్ణాపురం కొండల్లో జరిగిన తవ్వకాలను వారు రెవిన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ స్థానిక రెవిన్యూ అధికారులు సైతం ఎర్రమట్టి తరలింపు పై నిఘాను ఉంచాలని తవ్వకాలు ఎవరు జరిపారో అనే విషయాలపై విచారణ చేపట్టాలని రెవిన్యూ అధికారులకు సూచించారు. అలాగే ఇప్పటినుండి నిఘాను ఏర్పాటు చేసి ఎర్ర మట్టి తరలించకుండా గట్టి భద్రతను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్టీ అధికారి సాంబశివారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ దిలీప్ కుమార్ ఆర్ఐ బసవన్న గౌడ్ విఆర్వో అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలి

**డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి...జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టుల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ( ఏ.ఐ.కే.ఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకుల డిమాండ్**

**దేవనకొండ మార్చి 05సూర్య న్యూస్** రైతాంగానికి మండల గిట్టుబాటు ధరల హామీ చట్టాన్ని అమలు చేయాలని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్ర, రైతు సంఘం మండల గౌరవాధ్యక్షులు వై.కండప్ప, సీపీఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు లు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు దాదాపుగా 200 రకాల పంటలకు పైగా పండిస్తున్న కేవలం 20 నుంచి 25 రకాల పంటలకే మద్దతు ధర ప్రకటిస్తున్నాయన్నారు. అది కూడా స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అమలు చేయడం లేదన్నారు. ఏ గ్రేడ్ మిర్చి ధర ప్రస్తుతం 17000 గా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 11700 ఇస్తున్నామని చెప్పుకోవడం చాలా హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా రైతుల పేరు చెప్పి అధికారాలు చేపట్టి పబ్బం గడుపుకొని రైతులను నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఏపీ అంటే అమరావతి పోలవరమే కాదు





రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతు సమస్యలు, పెండింగ్ ప్రాజెక్టుల పైన కూడా దృష్టి సారించాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, నకిలీ విత్తనాలు,పురుగు మందులను అరికట్టి రైతుకు ప్రోత్సాహకం అందించకపోతే రైతు మనుగడ ప్రశ్నార్ధకమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కావున రైతు సమస్యల పైన రైతాంగం పైన ప్రభుత్వం దృష్టి సారించకపోతే జిల్లా వ్యాప్తంగా రైతు చైతన్య యాత్రలు నిర్వహించి రైతులను చైతన్య పరచి రైతు ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు కృష్ణ, రవికుమార్, అనుమప్ప, కోదండ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## కొర్లకుంట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**రైల్వే కోడూరు మార్చి 05 సూర్య న్యూస్** ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏ డి ఏ కె కవిత ఎం ఏ ఓ బి మల్లిక






హెచ్ ఓ భాస్కర ఈ కార్యక్రమానికి హాజరడం జరిగినది మరియు గోమాత సేవ ట్రస్ట్ బిజెపి వెంకట్రామరాజు అధ్యక్షుడు ట్రస్ట్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి సెక్రటరీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రైతు కూడా భూమిని కాపాడుకోవాలని రైతులందరూ కూడా తెలియజేస్తున్నాము భూమాతను కాపాడుకోవాలంటే నాటావు సహకారంతో అనేక రకాల సూక్ష్మజీవులు మన భూములు ఉంటాయి ఇవి కావాలంటే బీజామృతము ఘన జీవామృతం ద్రవ జీవామృతం ఇలాంటివి మనము పొలాల్లో వాడకం అనేది పెడితే ప్రతి భూమి కూడా ఆరోగ్యవంతుగా ఉంటుంది రైతులందరూ కూడా నాట్ ఆవు మూత్రంతో నాటు ఆవు పేడతో చెట్లు పెరుగుదలకు ఉపయోగపడుతుంది తెగులుకు ఆకుల తో అనేక రకాల కషాయాలు తయారు చేసుకోవచ్చు ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని బిజెపి వెంకటరమణ రాజు తెలియజేయడం జరిగినది ప్రతి రైతు కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని ఏడిఏ కే కవిత ఏవో బి మల్లిక హెచ్ ఓ భాస్కర్ తెలియజేయడం జరిగినది.ఈ సమావేశానికి రైతులు ప్రకృతి వ్యవసాయం చేసే సిబ్బంది విహెచ్ఎ భావన వీఐఏ త్రివేణి హాజరడం జరిగినది.

### ఉపాధి కూలీలకు 300 రోజులు...

## పని కల్పించి 700 ఇవ్వాలి

**రైల్వే కోడూరు మార్చి 05 సూర్య న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సంవత్సరానికి 3 00 రోజులు పని దినాలు




కల్పించి, ఇప్పుడున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా రోజువారి కూలీ 700 రూపాయలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ల, సబ్ కలెక్టర్ల కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాలు చేపట్టి మెమోరాండాలి ఇవ్వడం జరిగినది, అందులో భాగంగానే రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిటి గారికి మెమోరాండం ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి గారు సందర్భంగా మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన అప్పటినుండి చాలా చోట్ల పనులు చూపించలేక వందలాదిమంది ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, ఆ వలసలను ఆపాలంటే సంవత్సరంలో 300 రోజులు పని కల్పించాలని ఆయన అన్నారు, ఉపాధి హామీ పనులు చేసే చోట ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఎండలు తీవ్రంగా ఉన్నందువల్ల మజ్జిగ ఏర్పాటు చేసి, షెల్టర్లు వేయాలని, అంతేకాకుండా ఉపాధి కూలీలు పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని, పని అడిగిన ప్రతి ఒక్కరికి పని చూపించాలని, పని చూపించలేని ఎడల అర్థకూలి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ఆయాను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు, తక్షణమే ప్రభుత్వం పైన తెలిపిన డిమాండ్లను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో స్థానిక ప్రభుత్వ కార్యాలయం ఎదుట జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల ను కలుపుకొని వేలాది మందితో దశలవారీగా ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) రాజంపేట నియోజకవర్గం కార్యదర్శి గుడిసె నరసింహులు, రైల్వే కోడూరు నియోజవర్గ అధ్యక్ష, కార్యదర్శి మొగిలి వినయ్, ఎం జయరామయ్య, నియోజవర్గ ఉపాధ్యక్షులు మల్లికా రమణయ్య , రైల్వే కోడూరు నియోజవర్గ కె, వెంకటరమణ, గంగయ్య, కె గుర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

### గాలికుంటు వ్యాధి నివారణకు

## టీకాలు వేయించుకోండి

**:పశు వైద్యులు డాక్టర్ శివానంద్**

**మహానంది మార్చి 05 సూర్య న్యూస్** పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించుకోవాలని పశు వైద్యులు డాక్టర్ శివానంద్ పేర్కొన్నారు. బుధవారం మహానంది



మండలంలోని గాజులపల్లె, గోపవరం గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మార్చి 1 నుంచి 30 వరకు చేపడుతున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి, వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని కోరారు.4 నెలల దూడ నుంచి పెయ్య దూడ, దున్న పిల్ల అనే తేడా లేకుండా పాడి గేదెలు, ఆవులు అన్నింటికీ గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకువాలని పాడి రైతులకు తెలిపారు.పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి, వ్యాధులు సోకకుండా కాపాడుకోవాలని కోరారు.

### నాటుసార స్థావరాలపై

## ఎక్సైజ్ దాడులు

**చింతలపూడి మార్చి 05 సూర్య న్యూస్** చింతలపూడి సర్కిల్ ప్రొహిబిషన్ %డ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో గల లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామములో నాటు సారాయి వల్ల



జరిగే అనర్ధాలు గురించి విశ్లేశంగా గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి నాటు సారాయి తయారీ కలిగి ఉండుట విక్రయించుట, రవాణా చేయుట, డ్రగ్స్ మరియు గాంజా మొదలగు నేరములు గురించి అవగాహన తెలుపుతూ , అటు వంటి నేరములు చేయువారు ఎవరైనా గ్రామములో ఎవరైనా ఉంటే వారి వివరములను వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు గాని ఎక్సైజ్ స్టేషన్ చింతలపూడి సెల్ నెంబర్ 9440902428 గాని తెలిపినచో సమాచారము ఇచ్చిన వారి పేరు,వివరాలు గోప్యంగా ఉంచి , వెంటనే సదరు గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించి ,వారి పై కేసులు నమోదు చేయబడును.మరియు అందరి గ్రామ ప్రజలచే నవోదయ 2.0 కార్యక్రమము లో సాధనకై పాటుపడి సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయడమైనది.అలాగే లింగపాలెం మండలం వెస్ట్ యడవల్లి గ్రామంలో దాడులు నిర్వహించగా వెస్ట్ యడవల్లి గ్రామమునకు చెందిన పలగాని చెన్నారావు అను వ్యక్తి వద్ద నుండి (10) 180 ఎం ఎల్ పరిమాణము గల డ్యూటీ పైయిడ్(డీపీల్ )మద్యం సీసాలును స్వాధీన పరుచుకొనని అతని పై బెల్ట్ షాపు కేసు నమోదు చేయడమైనది. ఈ కార్యక్రమములో మరియు దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ సిఐ పి. అశోక్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పంటల మద్దతు ధరల అమలుకై సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా

**నంద్యాల మార్చి 05 సూర్య న్యూస్** సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా ప్రధాని మోడీ గారు రాతపూర్వకంగా రైతు సంఘాలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రధానంగా రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు %జ%2o50% ఫార్ములా ప్రకారం మద్దతు ధరలు నిర్ణయించి, చట్టబద్ధత కల్పించాలని అన్ని రకాల రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ నంద్యాల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ముందర భారీ టెంటు వేసి ధర్నాకు నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలురైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం,రైతు కూలీ సంఘం రాయలసీమ సాగునీటి సమితి, సిఐటియు కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిలు మరియు వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ 2021 డిసెంబర్ 9న దేశ ప్రధాని మోడీ గారు ఢిల్లీలో రైతుల ఆందోళన వద్దకు వచ్చి క్షమించమని కోరి, రైతులకు అవసరమైన మద్దతు ధరల చట్టాన్ని అమలు చేస్తానని రాతపూర్వకమైన హామీ ఇచ్చి నేటి వరకు అమలు జరపకపోవడం వల్ల దేశవ్యాప్తంగా ఉన్నటువంటి రైతు సంఘాలు కార్మిక సంఘాలు ఐక్యంగా ఎస్ కే యం ద్వారా వాటిని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, మన జిల్లాలో వ రి ధాన్యంపండించిన రైతులు బస్తాకు వెయ్యి రూపాయల వరకు




నష్టపోతున్నారని, మిర్చి ధర 21 వేల నుండి పదివేల రూపాయలకు పడిపోవడం వల్ల ఒక క్వింటా పైన 11 వేల రూపాయలు నష్టపోతున్నారని, స్వయంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మార్కెఫెడ్ ద్వారా కందులు, జొన్నలు, మినుములు మొక్కజొన్నలు మద్దతు ధరలకు కొనుగోలు చేస్తామని చెప్పడం తప్ప ఆచరణలో సకాలంలో అమలు జరగకపోవటం వల్ల మధ్య దళారుల చేతుల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోయారని ఉద్యానవన పంటలు ప్రధానంగా మామిడి పూత రాలిపోయి తీవ్రంగా నష్టపోయారనన్నారు.లక్షలాది మంది అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్న పట్టించుకోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు అప్పులు రద్దు చేస్తున్నారని, రైతులకు మాత్రం ఒక్క రూపాయి కూడా పంట రుణాలు రద్దు చేయడం లేదన్నారు. రైతాంగానికి అవసరమైన నాణ్యమైన, విత్తనాలు ఎరువులు సకాలంలో రాయితీగా అందక చేయక పోవడం వల్ల ప్రైవేటు వ్యాపారులు పిచ్చలవిడిగా రైతులను దోపిడీ చేస్తున్నారన్నారు. కావున రైతులందరూ రాజకీయాలకతీతంగా రైతాంగంపండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు, మరియుమద్దతు ధరలు అమలు చేసే వరకు పోరాడాలని మార్చి 10 వ తేదీ గుంటూరులో జరుగు రాష్ట్ర ధర్నాలు రైతులందరూ పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి రమేష్ కుమార్ గారు, ఏ రాజశేఖర్ , రాయలసీమ సాగునీటి సంఘం జిల్లా నాయకులు %.చీ% రెడ్డి , రామచంద్రారెడ్డి , రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఆనంద్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మార్పు, సుధాకర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్ మాట్లాడారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సి ఐ టి యు నాయకులు లక్ష్మణ్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామేశ్వరరావు, సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శులు టి. రామచంద్రుడు, వెంకటేశ్వరరావు, వీరన్న, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.